




https://prajakalam.com

RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

శనివారం | 06-04- 2024 సంపుటి: 15 , సంచిక: 05, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada










# దేశ వ్యాప్తంగా కుల గణన..

మొదటి పేజీ తరువాయి...

అమల్లోకి తీసుకొస్తామని స్పష్టం చేసింది కాంగ్రెస్ పార్టీ. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు.. దేశంలో ఒకే ఒక్క తమిళనాడు రాష్ట్రంలోనే 69 శాతం రిజర్వేషన్ అమలు అవుతుంది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టి.. కొత్త రిజర్వేషన్ విధానం కోసం రాజ్యాంగ సవరణ చేయనుంది.

**మేనిఫేస్టోలో కీలక అంశాలు**

యువతకు 30 లక్షల ఉద్యోగాలు
అగ్నివీర్ స్కీమ్ రద్దు..పాతపద్దతిలోనే ఆర్మీ రిక్రూట్ మెంట్
దేశ వ్యాప్తంగా 8 కోట్ల కాంగ్రెస్ గ్యారంటీ కార్డుల పంపిణీ
దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ
పెగాసస్, రాఫెల్ పై విచారణ
ఎలక్టోరల్ బాండ్లపై విచారణ
50 శాతం రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేత
కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్
పెట్రోల్ డీజిల్ రేట్లు తగ్గింపు
కనీస మద్ధతు ధరకు చట్టబద్ధత
వ్యవసాయ పరికారలకు జీఎస్టీ రద్దు
ఉపాధీ హామీ పథకం కింద రోజుకు రూ. 400 వేతనం
రైల్వే ఛార్జీల తగ్గింపు, వృద్ధులకు టికెట్లలో రాయితీ
మహాలక్ష్మీ స్కీం కింద ఏడాదికి లక్ష
దేశ వ్యాప్తంగా కలగణన
రైల్వేల ప్రైవేటీకరణ నిలిపివేత
విద్యార్థులకు లక్ష సాయం

# మూగబోయిన తొలి తెలుగు న్యూస్ రీడర్ స్వరం

**తెలుగులో తొలిసారి వార్తలు..**

శాంతి స్వరూప్ తెలుగులో తొలిసారి వార్తలు చదివారు. తెలుగు తొలి న్యూస్ రీడర్‌గా చెరగని ముద్ర వేశారు. అంతేకాదు.. పదేళ్లపాటు టెలీప్రాంప్టర్ లేకుండా పేపర్ చూసి చెప్పేవారు. శాంతిస్వరూప్.. 1983 నవంబర్ నుంచి దూరదర్శన్‌లో వార్తలు చదివారు. 2011లో దూరదర్శన్‌లో పని చేసిన ఆయన.. ఆ తరువాత పదవీ విరమణ చేశారు. న్యూస్ రీడర్‌గా లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును కూడా శాంతిస్వరూప్ అందుకున్నారు.

శాంతి స్వరూప్ అనుభవాలు

'నేను చదివిన అత్యంత విషాదకరమైన వార్తలివే':

తొలి తెలుగు న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ నేడు కన్నుమూశారు. యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతోన్న ఆయన శుక్రవారం తుదిశ్వాస విడిచారు.



1983 నుంచి 2011 వరకు దూరదర్శన్‌లో న్యూస్ రీడర్‌గా పనిచేసిన ఆయన జీవితంలోని అనుభవాలను గతంలో పంచుకున్నారు. ఒకసారి వాటిని గుర్తుచేసుకుందాం.

ఇలా సుపరిచితమయ్యారు..

ఇప్పుడంటే ప్రతి ఒక్కరి చేతుల్లో సెల్‌ఫోన్లు ఉన్నాయి కాబట్టి ఏ వార్త అయినా క్షణాల్లో తెలిసిపోతుంది. మూడు దశాబ్దాల క్రితం పరిస్థితి వేరు.. అందుకే శాంతి స్వరూప్ .. గొంతు కోసం కొన్ని లక్షల మంది టీవీలకు అతుక్కుపోయేవారు. సాయంత్రం 7 గంటలకు దూరదర్శన్‌లో వచ్చే మ్యూజిక్ వింటే చాలు, ఎక్కడున్నా పరిగెత్తుకుని వచ్చేవాళ్లు. అలా మొట్టమొదటి తెలుగు టీవీ న్యూస్ రీడర్‌గా అందరికీ సుపరిచితమయ్యారు శాంతి స్వరూప్.

అందరూ భయపడ్డారు..

ఇరవై సంవత్సరాలకు పైగా తెలుగు వార్తలు చదివిన వ్యక్తి శాంతి స్వరూప్ ఒక్కరే. న్యూస్ రీడర్‌గా, వ్యాఖ్యాతగా అందరినీ ఆకట్టుకున్నారు. వార్తలు చదవడంలో ఆయనది విలక్షణ శైలి. తెలుగు భాషపై ఎంత పట్టు ఉందో ఆయన మాటల్లోనే తెలుస్తుంది. అప్పట్లో టెలీప్రాంప్టర్ లేదు. దీంతో స్క్రిప్ట్ పేపర్లనే ఆయన బట్టీ పట్టి చదివేవారు. వార్తలు ప్రారంభమైన పదేళ్లపాటు ఇదే పరిస్థితి. ఆయనెక్కడ తప్పులు చదువుతారో అని అక్కడున్నవారంతా భయపడేవారట. ఈ విషయాన్ని స్వయంగా ఆయనే ఒక సందర్భంలో వెల్లడించారు.

సందర్భోచితంగా చదివేవారు..

వార్తలోని భావం ప్రేక్షకులకు అందాలనేది ఆయన ముఖ్య ఉద్దేశం. అందుకే ఆయన సందర్భోచితంగా వార్తలు చదివేవారు. ఇరుగుపొరుగు వారితో మాట్లాడుతున్నట్లుగానో, తోటి వారికి చెబుతున్నట్లుగానో చదివేవారు. అదే ఆయన్ని ప్రత్యేక స్థానంలో నిలబెట్టింది.

శాంతి స్వరూప్ ఎదుర్కొన్న సవాలు..

కేంద్ర ప్రభుత్వం నుంచి పది పేజీల రిపోర్టు ఇంగ్లిషులో ప్రతిరోజూ హైదరాబాద్ దూరదర్శన్‌కు వచ్చేది. దాన్ని అనువదించి, రికార్డు చేసి ప్రసారం చేసే బాధ్యతను యాజమాన్యం శాంతి స్వరూప్‌కు అప్పగించింది. ఆ పని చేయాలంటే కొన్ని గంటల సమయం పడుతుంది. అయితే ఆయన ఆ రిపోర్టును తెలుగులోకి అనువదించకుండా, ఇంగ్లిష్‌లోనే ముందుగా చదివి అర్థం చేసుకుని వార్తలు చదివేవారు. ఆ పని చేయడం సవాలుతో కూడినది అయినా, ఆయన ఒక్క తప్పు కూడా జరగకుండా చదవడంతో అధికారులంతా ప్రశంసలు కురిపించేవారు.

ఆయన చదివిన అత్యంత విషాదకరమైన వార్తలివే..

ఎన్నో రకాల వార్తలు చదివిన ఆయన రెండు వార్తలను మాత్రం అత్యంత విషాదకరమైనవని చెప్పారు. "ఇందిరాగాంధీ హత్య వార్త. ఆవిడ ఉదయం చనిపోతే సాయంత్రం వరకు ఆ విషయం వెల్లడించలేదు. ఆ తర్వాత 10 రోజులు సంతాప దినాలుగా ప్రకటించారు. ఆ పది రోజులు టీవీ పెడితే విషాద సంగీతమే వచ్చేది. ఆవిడ పార్థీవదేహాన్ని తెరపై చూపిస్తుంటే వెనకాల నా గొంతు వినిపించేది. అలాగే రాజీవ్‌గాంధీ మరణవార్త కూడా నేను ఎప్పటికీ మర్చిపోలేను. ఇవే నా సర్వీసులో నేను చదివిన విషాద వార్తలు" అని చెప్పారు.

శాంతి స్వరూప్‌తో కలిసి 'ప్రజలతో ముఖ్యమంత్రి'.. ఎన్నో సమస్యలు పరిష్కరించా: చంద్రబాబు

తొలి తెలుగు న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ మరణం దిగ్భ్రాంతి కలిగించిందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు.

తెలుగు దూరదర్శన్‌లో వార్తలు అనగానే మొదటిగా గుర్తొచ్చేది ఆయనేనని చెప్పారు. ఈ మేరకు ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ చేశారు.

"నేను ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మేమిద్దరం కలిసి ప్రతి సోమవారం 'ప్రజలతో ముఖ్యమంత్రి' కార్యక్రమం చేసేవాళ్లం. ఆరేళ్ల పాటు సాగిన ఈ కార్యక్రమంలో ప్రజలు నేరుగా తమ సమస్యలను చెప్పుకొని పరిష్కారం పొందేవారు. ఆ విధంగా మా అనుబంధం సుదీర్ఘమైనది. శాంతి స్వరూప్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా" అని చంద్రబాబు పేర్కొన్నారు.

శాంతి స్వరూప్ మృతిపై తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సంతాపం తెలిపారు. దూరదర్శన్ అంటే వార్తలు.. వార్తలు అంటే శాంతి స్వరూప్ అన్నంతగా తెలుగు వీక్షకులకు దగ్గరయ్యారన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

కేసీఆర్ సంతాపం

శాంతి స్వరూప్ మరణంపై భారాస అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. టీవీలో వార్తలు చదివే తొలితరం న్యూస్‌రీడర్‌గా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును పొందారని.. మీడియా రంగంలో తనదైన ముద్రవేశారని కొనియాడారు. ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.




రైతు భరోసా సత్యాగ్రహ దీక్షలో బీజేపీ అధ్యక్షుడు సునీల్ రెడ్డి

# బీజేపీ రైతు భరోసా సత్యాగ్రహ దీక్ష

-రూ.2లక్షల రైతు రుణమాఫీ చేయాలి
-రైతులకు ఎకరానికి రూ.15 వేలు రైతుభరోసా ఇవ్వాలి
-మద్దతు ధరకు 500 బోనస్ కలిపి ధాన్యం కొనుగోలు చెయ్యాలి
-పంట ఎండి పోయిన పంటలకు ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలి
-డి-83,డి-86 కెనాల్ ల ద్వారా మరొక తడి పంటలకు నీరు ఇవ్వాలి



దీక్షలో మాట్లాడుతున్న పెద్ధపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్



నిమ్మరసం అందజేసి దీక్షను విరమింపజేసిన గోమాస

పెద్దపల్లి,ఏప్రిల్05:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) గత ఎన్నికల్లో రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతికొచ్చిన వరి ధాన్యాన్ని మద్దతు ధరకు బోనస్ రూ.500 కలిపి కొనుగులు చేయ్యాలని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అద్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర అద్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపు మేరకు,రాష్ట్ర ప్రదాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ ఆదేశానుసారం మేరకు పెద్దపల్లిలో శుక్రవారం బీజేపీ జిల్లా అద్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆద్యక్షతన జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డితో కలిసి రైతు భరోసా సత్యాగ్రహ దీక్ష చేపట్టారు.ప్రభుత్వ వైకరిపట్ల నిరసన వ్యక్తం చేశారు.ఉదయం 11 గంటలకు ప్రారంభమైన దీక్ష మధ్యాహ్నం 1గంట వరకు కొనసాగగా దీక్షకు హాజరైన పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ నిమ్మరసాన్ని అందజేసి నిరసన దీక్షను విరమింపజేశారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అద్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డిలు మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామంటూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఊదరగొట్టిన కాంగ్రెస్ పార్టీ తీరా అధికారంలోకి వచ్చాక ఆ హామీపై నోరువెందవడం లేదని విమర్శించారు.ఓ వైపు యాసంగి ధాన్యం కొనుగోళ్లు మొదలైనా బోనస్‌పై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయడం లేదని,ఇప్పటికే సాగు నీరు కరువై పంటలు ఎండిపోతుంటే కనీసం బోనస్‌తోనైనా ఊరట లభిస్తుందనుకున్న రైతులకు నిరాశే మిగులుతున్నదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు హామీలు ఇచ్చి,అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో రైతుల పరిస్థితిని దయనీయంగా తయారు చేసిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాగు నీరు సరిగా ఇవ్వక రైతులకు కన్నీళ్లే మిగిల్చిందన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు,సీఎం స్వయంగా తీసుకొన్న గడువు 100 రోజులు ముగిసినందున కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఎకరానికి రూ. 15వేల రైతు భరోసా,వరి ధాన్యానికి ఎమ్మెస్పీ ధర పై క్వింటాలుకు రూ.500ల బోనస్,నీరులేక పంట నష్టపోయిన రైతులకు ప్రతీ ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం,రూ.2 లక్షల రైతు రుణ మాఫీ,24 గంట కరెంట్,రైతు భరోసా పాటు ఆరు గ్యారంటీలను అమలు చేయాలని,డి-83,డి-86 కెనాల్ల ద్వారా మరొక తడి పంటలకు నీరు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రైతుల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

**గోమాస శ్రీనివాస్**
**-బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి**

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణను అనేక విధాలుగా మోసం చేసిన కాంగ్రెస్ ఇప్పుడు అదే పంతా కొనసాగిస్తుందని విమర్శించారు.ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీ లపై పెద్ద ఎత్తున ప్రచారం చేసిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మీన వేషాలు లెక్కిస్తుందని మండిపడ్డారు.కాంగ్రెస్,బీఆర్ఎస్ తెలంగాణను వంచించడంలో ఈ రెండు ఒకదానిని ఒకటి మించినవే అన్నారు. భారతీయ జనతా పార్టీ కలిసి కదులుదాం మరోసారి మోడీ ని గెలిపిద్దాం అనే నినాదంతో ముందుకు సాగుతుందని అన్నారు.సబ్కా సాత్-సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్ నినాదమే విధానంగా నూట నలభై కోట్ల భారతీయుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం అనేక అద్భుత విజయాలను సాధించిందని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో అనేక మౌలిక సదుపాయాలు కల్పించబడ్డాయని,అన్ని రంగాలలో దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ ముందుకు వెళ్తున్నామని,ఇప్పుడు భారత్ ప్రపంచానికి మార్గనిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు.అలాగే ఈ లోక్ సభ ఎన్నికలలో తిరిగి ప్రధానిగా నరేంద్ర మోదీని ఎన్నుకోవాలని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.ఈ దీక్ష సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు,అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్,సీనియర్ నాయకులు తంగడ రాజేశ్వర రావు,పొల్సాని సంపత్ రావు, నగునూరి వెంకటేశ్వర గౌడ్,గుండబోయిన లక్ష్మణ్ యాదవ్,మున్సిపల్ కౌన్సిలర్ రాజా మహంత కృష్ణ,లావణ్య, మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్,కారంగుల శ్రీనివాస్,కూకట్ల నాగరాజ్,రాజన్న పటేల్, కోదాటి రమణారావు,శ్రీకాంత్,వేల్పుల రమేష్, శ్రీధర్,అన్వేష్,పెంజర్ల రాకేష్,సతీష్,ఆడపు రమేష్,రాజేశం,పడాల శ్రీనివాస్,పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోకపోతే ఊరుకునేది లేదు

మొదటి పేజీ తరువాయి...

ఉమ్మడి కరీంనగర్ పర్యటనలో భాగంగా సిరిసిల్ల పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. "రాష్ట్రంలో 15 నుంచి 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. నీటి నిర్వహణ గురించి ఈ ప్రభుత్వానికి సరైన అవగాహన లేదు. నాణ్యమైన విద్యుత్తు అందక మోటార్లు కాలిపోతున్నాయి. ప్రభుత్వ వైఫల్యం వల్లే పంటలు ఎండిపోయాయి. వర్షపాతం లేకపోవడం వల్ల పంటలు ఎండుతున్నాయని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఇవాళ ప్రతి పల్లె రోధిస్తోంది. ఇది కాలం తెచ్చిన కరవా? కాంగ్రెస్ తెచ్చిన కరవా?. రైతు బంధుపై ఈ ప్రభుత్వానికి ఒక దశ దిశా లేదు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్న వస్త్రం కోసం పోతే.. ఉన్న వస్త్రం ఊడినట్లుగా ఉంది పరిస్థితి. కొత్త ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని నాలుగు నెలలు ఆగాం. ఇక ఊరుకునేది లేదు" అని కేసీఆర్ అన్నారు. "వంద రోజుల్లో 209 మంది రైతులు చనిపోయారు. 48 గంటల్లో లిస్ట్ ఇవ్వాలని కాంగ్రెస్ నేతలు అడిగారు. నాలుగు గంటల్లోనే సీఎస్‌కు వివరాలు పంపాం. చనిపోయిన రైతు కుటుంబాలకు ప్రభుత్వం రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి. ఎకరానికి రూ.25వేలు చొప్పున పరిహారం చెల్లించాలి. పదేళ్ల క్రితం చేనేత కార్మికుల పరిస్థితి ఎలా ఉందో.. ఇప్పుడు అలా తయారైంది. చేనేత కార్మికులను ఆదుకోకపోతే రాష్ట్రం రణరంగంగా మారుతుంది. భారాస కంటే 1.80 శాతం మాత్రమే కాంగ్రెస్‌కు ఎక్కువ ఓట్లు వచ్చాయి. మీ మోసపూరిత హామీలు చూసి ప్రజలు మోసపోయారు. గత వేసవి 14,500 మెగా వాట్ల విద్యుత్ సరఫరా జరిగింది. ఈ వేసవిలో గతేడాది కంటే 700 యూనిట్లు మాత్రమే అదనంగా వచ్చింది. ఎన్టీపీసీ నుంచి అదనంగా 1400 మెగావాట్ల లభ్యత పెరిగితే 700 మెగావాట్లు మాత్రమే సరఫరా చేశారు. కాళేశ్వరాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి నీళ్లివ్వాలని ఆరాటపడ్డాం. 6 నెలలు తపస్సు చేసి కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేశాం. మేడిగడ్డ వద్ద 300 పిల్లర్లు నిర్మించాం. అందులో 3 పిల్లర్లు కుంగిపోతే.. మొత్తం మునిగిపోయినట్లు ప్రచారం చేస్తున్నారు. కాళేశ్వరం డిజైన్ల విషయంలో కాంగ్రెస్ వాళ్లకు తెలివి లేదు. రైతులను, చేనేతలను ఆదుకోకపోతే ఇకపై ఊరుకునేది లేదు" అని కేసీఆర్ అన్నారు.

# అధికారం పోగానే కేసీఆర్‌కు రైతులు గుర్తొచ్చారు

మొదటి పేజీ తరువాయి...

అధికారం పోగానే కేసీఆర్‌కు రైతులు,నీతులు గుర్తొచ్చాయని ఎద్దేవా చేశారు. కేసీఆర్ గతం, వర్తమానం అంతా నటన అని వ్యాఖ్యా నించారు. "అధికారంలో ఉన్నప్పుడు గర్వంతో తెలంగాణ ప్రజల జీవితాలతో చెలగాటమాడారు. అధికారం పోగానే ప్రజలు గుర్తుకువచ్చారు. ప్రకృతి వైపరీత్యాన్ని ప్రభుత్వం మీదకు నెడుతున్నారు. భారాస ఉనికిని కాపాడుకునేందుకే రైతులను వాడుకుంటు న్నారు. కేసీఆర్ గత పదేళ్లలో ఎనాడైనా పంటలు పరిశీలించారా? ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతే పరిహారం ఇచ్చారా? భారాస ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగానే రాష్ట్రంలో కరవు ఏర్పడింది" అని మంత్రి ధ్వజమెత్తారు.

# ఎస్సీ ఉపకులాలకు సీఎం రేవంత్ భరోసా

**-ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు**
**-తహిసిల్దార్ నుంచే ఎస్సీ ఉపకులాలకు సర్టిఫికెట్‌లు**
**-ఎస్సీ ఉపకులాల సమస్యలు పరిష్కరిస్తాననని హామీ**
**-సీఎం రేవంత్‌తో సమావేశమైన బైరి వెంకటేశం**



హైదరాబాద్:05 ఏప్రిల్
( ప్రజా కలం ప్రతినిధి )

హైదరాబాద్: ఎస్సీ ఉపకులాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేడు (శుక్రవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు ఎస్సీ ఉపకులాల సమస్యలు పరిష్కరిస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలంటూ చేసిన వినతికి ఆయన సానుకూలంగా స్పందించారు. ఆర్డీవో నుంచి కాకుండా తహిసిల్దార్ నుంచే ఎస్సీ ఉపకులాలకు క్యాస్టు సర్టిఫికెట్‌లు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ నివాసంలో బైరి వెంకటేశం సమావేశం అయి ఎస్సీ ఉపకులాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఎస్సీ ఉపకులాల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహకరించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం కృతజ్ఞతలు తెలిపారు. దళిత ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గత పదేళ్లుగా పోరాడుతున్న ఫలితంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చారని, కానీ మొన్న ప్రకటించిన కార్పొరేషన్‌లలో ఉపకులాల కార్పోరేషన్ ప్రస్తావన లేకపోవడం తమకు నిరాశ కలిగిందన్నారు. తాజాగా ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ముఖ్య నాయకులు టి. ఎన్. స్వామి మిత అయ్యవార్,చంద్రగిరి సత్యనారాయణ సమగర, రాయిల లక్ష్మి నర్సయ్య చిందు,సిరిపాటి వేణు బుడ్గ జంగం, మటపతి నాగయ్య స్వామి, కర్నె రామారావు డక్కలి, శాఖమూరి యాదగిరి హొలియదాసరి, గడ్డం సమ్మయ్య చిందు, ఔషాదం రవీందర్ గోసంగి, నర్సింగ్ మోరే మాంగ్,తల్వారే పరమేశ్వర్ మాంగ్, మహేందర్ దుర్గే మహర్,తులజాపూర్ శోభా మహర్, పురం శివశంకర్, బొబ్బిలి రమేష్ మాల జంగం, గడ్డం చిరంజీవి చిందు, కురువ బాలరాజు మదాసి కురువ, ఎత్తపు కేశవులు బ్యాగర, దొంబర దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శనివారం | 06-04- 2024 సంపుటి:15 ,సంచిక:05, నిజామాబాద్ పేజీలు:12, వెల:3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## త్వరలోనే బిఆర్ఎస్

# అడ్రస్ గల్లంతే

- -ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం
- -తుక్కుగూడ బహిరంగ సభ విజయవంతం చేయాలి
- -తుక్కుగూడ బహిరంగ సభ ఏర్పాటు పరిశీలించిన
- - ఎఐసిసి ఇన్చార్జి దీపాదాస్, తెలంగాణ రాష్ట్ర మంత్రులు



**మహేశ్వరం, ఏప్రిల్ 05, (ప్రజా కలం )**

ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని ఎఐసిసి ఇన్చార్జి దీపాదాస్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో ఈనెల 6న జరిగే భారీ బహిరంగ సభ ఏర్పాట్లను ఎఐసిసి ఇన్చార్జి దీపాదాస్,తెలంగాణ రాష్ట్ర మంత్రులు పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోను రేపు జరిగే జన జాతర బహిరంగ సభలో జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ ప్రకటిస్తారని మాటలు ప్రభుత్వం కాదని చేతలు ప్రభుత్వాన్ని రేపటి జనజాతర బహిరంగ సభలో మా నాయకుడు రాహుల్ గాంధీ ప్రకటించిన మేనిఫెస్టోలో ప్రజలకి మేము ఏ విధంగా వారి అభివృద్ధికి బాటలు వేస్తున్నామని ప్రతి ఒక్కరికి తెలుస్తుందని వారు పేర్కొన్నారు. తుక్కుగూడ భారీ బహిరంగ సభ విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఈ బహిరంగ సభకు లక్షలాదిమంది ప్రజలను తరలించాలని కోరారు. అనంతరం బారీ బహిరంగ సభ ఏర్పాట్లలను పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఖాళీ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి ఇన్చార్జి దీపాదాస్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,మంత్రి పొనం ప్రభాకర్ , శ్రీధర్ బాబు ,సీతక్క పిఐసిసి ఇంచార్జ్ రోహిత్ చౌదరి, వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, రంగారెడ్డి జెడ్పీ చైర్మన్ తీగల అనిత రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.




## దేశ వ్యాప్తంగా

# కుల గణన..

### 50 శాతం రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ : కాంగ్రెస్ మేనిఫెస్టో

ఢిల్లీ : 2024 ఎన్నికలకు సంబంధించి.. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో ప్రకటించింది. 48 పేజీలతో ఉన్న మ్యానిఫెస్టోలో ఎన్నో కీలకమైన అంశాలు ఉన్నాయి. వీటిలో ప్రధానమైన వాటిలో రెండు అంశాలు సంచలనంగా మారాయి. దేశవ్యాప్తంగా కుల గణన చేస్తామని ప్రకటించింది కాంగ్రెస్ పార్టీ. కుల గణన జరిగి దశాబ్దాలు అవుతుంది.. ఈ క్రమంలోనే ఇటీవల కొన్ని రాష్ట్రాల్లో కులగణన చేపట్టాయి. బీహార్, ఏపీ రాష్ట్రాలు కుల గణన చేట్టాయి. బీహార్ లో కుల గణన రిపోర్ట్ కూడా వెల్లడైంది. దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జనాభా పెరిగినట్లు బీహార్ రిపోర్ట్ వెల్లడించింది. ఇదే సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టనున్నట్లు సంచలన హామీ ఇచ్చింది. మరో కీలకమైన హామీ ఏంటంటే.. రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం కోటా సీలింగ్ ను ఎత్తివేస్తామని.. దీని కోసం రాజ్యాంగ సవరణ చేపడతామని స్పష్టమైన హామీ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.

**పెట్రోల్, డీజిల్ రేట్లు భారీగా తగ్గిస్తాం..**

**మహిళలకు ఏడాదికి లక్ష**

కులగణన తర్వాత ఆయా కులాల జనాభా సంఖ్య ఆధారంగా కొత్త రిజర్వేషన్ విధానాన్ని

తరువాయి 2వ పేజీలో...





## నర్కుడలో గుట్టు చప్పుడు కాకుండా

# అక్రమ నిర్మాణాలు

- - ఇంత జరుగుతున్న రెవెన్యూ సిబ్బంది మౌనం
- - చర్యలు తీసుకోవాల్సిన అధికారులే సహకరిస్తున్నారా..
- - గ్రామస్తులు ఫిర్యాదు చేసిన పట్టించుకునే వారే లేరా...
- -అనుమతులు లేకున్నా పనులు ఎలా జరుగుతున్నాయి

**శంషాబాద్ ఏప్రిల్ 05, (ప్రజా కలం )**

రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రం చౌదరిగూడ,నర్కుడలో గ్రామంలో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండానే ఇదేచ్ఛగా షెడ్డు నిర్మాణం జరుగుతున్న రెవిన్యూ సిబ్బంది పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. నర్కుడ గ్రామస్తులు ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు అరోపిస్తున్నారు. ఇంత స్థానిక ఎమ్మార్వో, ఆర్ఐ సారిక,నర్కుడ గ్రామ పంచాయతీ కార్యదర్శి సిహెచ్ శ్రీకాంత్ గౌడ్ ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నిస్తున్నారు. గ్రామ కార్యదర్శిని ప్రజా కలం సంప్రదించగా చర్యలు తీసుకుంటున్నామని సమాధానం ఇచ్చారు. కానీ అక్కడ మాత్రం పని జరుగుతుంది. అది ఎలా సాధ్యమవుతుంది అధికారులకే తెలియాలి ఎలాంటి పర్మిషన్ లేకున్నా భారీగా పెద్ద ఎత్తున రెండు షెడ్ల నిర్మాణాలు ఎలా జరుగుతున్నాయి షెడ్ల నిర్మాణాలు పూర్తి కావస్తున్న అధికారులు కనీసం అక్కడ తుంగి చూసే పరిస్థితి లేకపోవడం సూచనీయం తక్షణమే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అక్కడ జరుగుతున్న పనులను వెంటనే నిలిపివేయాలని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు.



# మూగబోయిన

## తొలి తెలుగు న్యూస్ రీడర్

# స్వరం

ఇప్పుడంటే ప్రపంచంలో ఏ మూలన ఏం జరిగి.. ఎలాంటి సమచారం అయిన మన అరచేతిలో వచ్చి వాలిపోతుంది. సెల్ ఫోన్లోనే.. మనకు కావాల్సిన ఎలాంటి సమాచారం అయినా మనకు దొరికిపోతుంది. అయితే ఒకప్పుడు మాత్రం వార్తలు గురించి రోజంతా వేచి చూడాలి. రాత్రి ఏడు గంటలకు టీవీల్లో అదీ దూర దర్శన్‌లో ఏడుగంటలకు మాత్రమే ఓ బులిటెన్‌లో జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్ర,రాజకీయ వార్తలు అన్నీ వచ్చేవి. ఆ వార్తలు చదివే న్యూస్ రీడర్ పేరు శాంతి స్వరూప్. ప్రభుత్వ ప్రచార సాధనమైనటువంటి దూరదర్శన్ లో తొలి తెలుగు యాంకర్‌గా ఆయన ప్రాముఖ్యత సంపాదించారు.

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (ప్రజాకలం ప్రతినిధి):**

ప్రముఖ న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ కన్నుమూశారు. గుండెపోటుతో ఆస్పత్రిలో చేరిన ఆయన.. చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. రెండురోజుల క్రితం ఆయనకు గుండెపోటు వచ్చింది. దాంతో కుటుంబ సభ్యులు ఆయన్ను యశోదా ఆస్పత్రిలో చేర్పించారు. వైద్యులు ఆయనకు చికిత్సనందించారు.

దురదృష్టావ శాత్తు చికిత్స పొందుతూనే ఆయన కన్నుమూశారు.

2లో



## అధికారం పోగానే కేసీఆర్‌కు రైతులు గుర్తొచ్చారు

### : మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (ప్రజాకలం ప్రతినిధి):**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటించిన భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం పట్ల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. కరీంనగర్ వెళ్లిన ఆయన కాళేశ్వరం ప్రాజెక్టును చూస్తే బాగుండేదన్నారు.

తరువాయి 2వ పేజీలో...



## ఎస్సీ ఉపకులాలకు సీఎం రేవంత్ భరోసా

2లో

## నేను వైఎస్సార్ బిడ్డను...

## మీ బిడ్డను..

# మీ బలాన్ని..



### హత్యా రాజకీయాలు చేసే వాళ్ళు కావాలా ? న్యాయం కోసం పోరాడే వాళ్ళు కావాలా?

### కలసపాడు మండలం మీదుగా ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి న్యాయ యాత్ర

కడప, ఏప్రిల్ 5: ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఏపీ న్యాయ యాత్ర కొనసాగుతోంది. జిల్లాలోని బద్దేల్ నియోజకవర్గం కలసపాడు మండలం మీదుగా షర్మిల న్యాయ యాత్ర సాగుతోంది. ఈ సందర్భంగా ఏపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. అధికారం ఇస్తే జగన్ అన్న హత్యా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. సొంత బాబాయిని హత్య చేసిన నిందితులను పక్కన పెట్టుకున్నారని.. మళ్ళీ వాళ్ళకే ఎంపీ సీట్ ఇచ్చారని మండిపడ్డారు. జగన్ హంతకుడిని కాపాడుతున్నారని ఆరోపించారు. అవినాష్ దోషి అని తెలిసినా చర్యలు లేని.. – నిందితులు దర్జాగా బయట తిరుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీతో పొత్తుతో అవినాష్‌ను కాపాడుతున్నార న్నారు. మాజీ మంత్రి వివేకా చావుకు కారణం అయిన అవినాష్ రెడ్డికి సీట్ ఇస్తే ఎలా అని ప్రశ్నించారు. హంతకుడిని చట్టసభల్లో పంపాలని చూస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. అవినాష్ గెలిస్తే హంతకుల పాలన వస్తుందని.. హంతకులు గెలవకూడదని తాను ఎంపీ గా పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇద్దరినీ ఒడించాలన్నారు. "మాట మీద నిలబడే వైఎస్సార్ బిడ్డగా మాట ఇస్తున్న. హత్యా రాజకీయాలు చేసే వాళ్ళు కావాలా ? న్యాయం కోసం పోరాడే వాళ్ళు కావాలా? హంతులకు ఓటు వేస్తే మనకు భవిష్యత్ ఉండదు. ఓటు వేసే ముందు ఒక సారి అందరూ ఆలోచన చేయాలి.

నేను వైఎస్సార్ బిడ్డను... మీ బిడ్డను.. మీ బలాన్ని. 10 ఏళ్ళు రాష్ట్రాన్ని బాబు, జగన్ భ్రష్టు పట్టించారు. విభజన హామీల కోసం ఒక్కరూ పోరాటం చేయలేదు. జగన్ గారికి మళ్ళీ ఓటు అడిగే హక్కు లేదు. ఇచ్చిన ఒక్క హామీ అమలు చేయలేదు.– రాష్ట్రాన్ని 10 లక్షల కోట్ల అప్పుల కుప్ప చేశారు. రాష్ట్రాన్ని బీజేపీకి తాకట్టు పెట్టారు'' అంటూ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## రైతులను ఆదుకోకపోతే

# ఊరుకునేది లేదు



**సిరిసిల్ల ఏప్రిల్ 5 (ప్రజాకలం ప్రతినిధి):**

కాంగ్రెస్ విధానాల వల్లే రాష్ట్రంలో రైతులు కష్టాలు అనుభవిస్తున్నారని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ విమర్శించారు. రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లో పంటలు ఎండిపోయాయన్నారు. రైతులను తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చనిపోయిన రైతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాల న్నారు. రైతులను, చేనేత కార్మికుల్ని ఆదుకోకపోతే ఊరుకునేది లేదన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## బహిరంగ సభను విజయవంతం చేయండి



రుద్రంగి, ఏప్రిల్ 05, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూం జలపతి, గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. నేటి తుక్కుగూడ లో జరిగే కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయడనికి రాహుల్ గాంధీ వస్తున్న సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సభకు తరలి రావాలని కోరారు. ప్రతిపక్ష బీఆర్ఎస్, బిజెపి నాయకులు చెప్పే అబద్ధపు ప్రచారాలను నమ్మకుండా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని బారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి, బీసీసెల్ అధ్యక్షుడు గండి నారాయణ, ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్ నాయకులు ఎర్రం గంగనర్సయ్య, పల్లి గంగాధర్, తర్రె లింగం, ధర్నా మల్లేశం, గడ్డం శ్రీనివాస్, కట్కూరి దాసు, వోద్యరపు మోహన్, అట్టపెల్లి మల్లేశం, దయ్యాల శ్రీనివాస్, పదల శ్రీనివాస్, పూదరి మహిపాల్, పల్లికొండ వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## రాంనూర్ లో ఉచిత గాలికుంటు నివారణ టీకాలు



వెల్గటూర్ : ఏప్రిల్ 5 ( ప్రజా కలం ప్రతినిది) జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలం రాంనూరు గ్రామంలో ఈరోజు ఉచిత గాలికుంటు నివారన టీకాలు 48 ఆవులు మరియు ఎడ్లు 63 గేదెలకు ఉచిత టీకాలు వేయడం జరిగిందని ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారిని డాక్టర్ పి శ్రీ ప్రియ సిబ్బంది ఏ నాగరాజు కే కుమార్ జి నవీన్ కే నారాయణ ఎం చంద్రయ్య పి లక్ష్మి సిబ్బంది పాల్గొన్నట్లు పశు వైద్యాధికారిణి డాక్టర్ పి శ్రీ ప్రియ తెలిపారు

## పొన్నం పోచమల్లు జ్ఞాపకార్థం 10 మామిడి మొక్కలు ఎల్లమ్మ ఆలయానికి వితరణ



ఎండపల్లి : ఏప్రిల్ 5 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి 10 మామిడి మొక్కలను మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప -తిరుపతి వితరణ చేశారు తన తండ్రి మాజీ ఉపసర్పంచ్ కీ. శే. పొన్నం పోచమల్లు జ్ఞాపకార్థం వితరణ చేసి ఈరోజు మామిడి మొక్కలను నాటారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప- తిరుపతి గౌడ్ గౌడ సంఘం అధ్యక్షులు గొల్లపెల్లి సత్యం గౌడ్ ఉపాధ్యక్షులు బిసగొని అంజి గౌడ్ సంఘ సభ్యులు బట్టు రామస్వామి గౌడ్ పొన్నం నరేష్ గౌడ్ గుండ గంగయ్య గౌడ్ గొల్లపెల్లి అంజి గౌడ్ బట్టు దేవయ్య గౌడ్ బట్టు రవి గౌడ్ ఎల్లమ్మ ఆలయ పూజారి బత్తిని గంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్



మెట్ పల్లి, ఏప్రిల్ 5 (ప్రజాకలం ప్రతినిధి) :నాటి నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల ప్రజలకి బాబూ జగ్జీవన్ ఒక ఆశాజ్యోతి గా నిలిచారని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి పుప్పాల లింబాద్రి, తునికి వేణు గోపాల్ లు అన్నారు. శుక్రవారం ఆయన జయంతి సందర్భంగా మెట్ పల్లి కోర్టు లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఫోటోకి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనాటి పేద ప్రజలకి, సమాజానికి కూడా బాబూ జగ్జీవన్ చేసిన సేవలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎలుముల రాంబాబు సీనియర్ న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, వడ్డేపల్లి శ్రీనివాస్, దయ్యా రాజారాం, సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఒజ్జెల శ్రీనివాస్, న్యాయవాదులు బక్కురి రమేష్, మగ్గిడి హరిభూషన్, మన్నె గంగాధర్, మగ్గిడి నర్సయ్య, బత్తుల దీక్షిత్, ఇల్లేందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గొడిసెలపేట లో వివాహానికి హాజరైన పెద్దపల్లి ఎంపీ బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల

ఎండపల్లి : ఏప్రిల్ 5 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గొడిసెలపేట గ్రామానికి చెందిన గొర్రె గట్టయ్య కూతురు అంజలి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్దపల్లి ఎంపీ బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మెతుకు స్వరూప -స్వామి గూడ రామ్ రెడ్డి అల్లె వెంకటేష్ యాదవ్ ఏలేటి కృష్ణారెడ్డి చింతల తిరుపతి కందికట్ల రాజేశం యాదవ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## మహనీయుల జీవిత చరిత్రను అన్ని వర్గాల వారు తెలుసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి,ఏప్రిల్ 05:(ప్రజా కలం ప్రతినిధి)మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని,వారి చరిత్రను,వారు చేసిన త్యాగాలను మనమంతా తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించిన అనంతరం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,మహనీయుల జీవితం నుంచి మనం వారి పనితీరు, వారు దేశం కోసం చేసిన త్యాగాలు తెలుసు కోవడానికి ఇట్టి కార్యక్రమాలు దోహదపడతా యని అన్నారు.మనదేశం దృఢంగా ఉంటూ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పిస్తూ,అన్ని మతాల,వర్గాల వారు ఇక్కడ ప్రశాంతంగా నివసించే వాతావరణం ఏర్పడడానికి మనం రచించుకున్న రాజ్యాంగం రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు అని తెలిపారు.బాబు జగ్జీవన్ రామ్ దేశ రక్షణ శాఖ మంత్రిగా పనిచేశారని,కీలక సమయంలో సరిహద్దులను కాపాడి దేశాన్ని ఒక్కటి చేసిన మహనీయుడని, రాజకీయాల్లో సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని కలెక్టర్ పేర్కొన్నారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో,రాజకీయ రంగంలో,సామాజిక వేత్తగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు.బాలికల విద్యకు సైతం ఆయన ప్రాధాన్యత కల్పించారని,తన కుమార్తెను ఇండియన్ ఫారిన్ సర్వీస్ వంటి ఉన్నత చదువులు చదివించారని,మహిళలు చదివితే కుటుంబంతో పాటు సమాజాభివృద్ధికి అవకాశం ముంటుందని తెలియజేసిన మహనీయుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగలైశ్వర్,జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్,జిల్లా బీసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, డి.ఆర్.డి.ఓ. రవీందర్,డి.పి.ఓ.ఆశాలత,మత్స్య శాఖ అధికార భాస్కర్,జిల్లా అధికారులు,ఉద్యోగులు,అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 8లోగా బియ్యం వేలంలో పాల్గొనుటకు ధరావత్తు డిడి సమర్పించాలి

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**- ఏప్రిల్ 10న ఉదయం 11 గంటలకు బియ్యం బహిరంగ వేలం**

పెద్దపల్లి,ఏప్రిల్ 05:(ప్రజా కలం ప్రతినిధి)పీడీఎస్ బియ్యం వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల వారు ఒక వెయ్యి రూపాయలు తిరిగి చెల్లించబడని దరావత్తు డి.డి.నీ ఏప్రిల్ 8లోగా సమర్పించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో వివిధ ప్రదేశాల్లో పౌర సరఫరాలు,రెవెన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించి అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన పిడిఎఫ్ బియ్యం జిల్లాలోని ఎంఎల్ఎస్ పాయింట్ల నందు భద్రపరచడం జరిగిందని,ఎంఎల్ఎస్ పెద్దపల్లి వద్ద 3 లక్షల 82 వేల 380 రూపాయల విలువ గల 352.38 క్వింటాళ్లు,ఎంఎల్ఎస్ సుల్తానాబాద్ వద్ద 9 లక్షల 150 రూపాయల విలువ గల 900.65 క్వింటాళ్లు,మంథని వద్ద 43 వేల రూపాయల విలువ గల 43 క్వింటాళ్ల బియ్యం భద్రపరచడం జరిగిందని,వీటిని ఏప్రిల్ 10న బహిరంగ మార్కెట్లో వేలం నిర్వహించచడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వేలంలో పాల్గొనడానికి ఆసక్తి గలవారు ఒక వెయ్యి రూపాయలు తిరిగి చెల్లించబడని ధరావత్తుతో సీల్డ్ కవర్లో ఏప్రిల్ 8 సాయంత్రం 5 గంటల లోపు జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని,బహిరంగ వేలంలో ఎక్కువ పాట పాడి అర్హత పొందిన వారికి,వేలం మొత్తం పైకం చెల్లించిన తదుపరి సరుకు స్వాధీనం చేయబడుతుందని,వేలం జరుపుటకు ముందు రోజులలో సరుకును పరిశీలించుకొనుటకు అనుమతించబడుతుందని,ఏప్రిల్ 10న ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో వేలం నిర్వహించడం జరుగుతుందని శ్యామ్ ప్రసాద్ లాల్ ఆ ప్రకటనలో తెలిపారు.

## బాబు జగ్జీవన్ రామ్ కృషి మరువలేనిది

**- కుల రహిత సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు**

**- ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి**

**- మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థపాక అధ్యక్షులు బొంకురి కైలాసం**



పెద్దపల్లి,ఏప్రిల్ 05:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) కుల రహిత సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థపాక అధ్యక్షులు బొంకురి కైలాసం అన్నారు.శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని మహనీయుల ఆశయ సాధన సంఘం కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు బొంకూరి కైలాసం మాట్లాడుతూ భారత ప్రభుత్వం కేబినేట్‌లో సుదీర్ఘకాలంగా మంత్రిగా,ఉప ప్రధానిగా సేవలు అందించి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్తని బాబు జగ్జీవన్ రామ్‌ను కొనియాడారు.అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం జగ్జీవన్ రామ్ తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు.అన్ని వర్గాల సమానత్వాన్ని చాటి చెప్పిన జగ్జీవన్‌రామ్‌ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉస్తెం శ్రీనివాస్ ముదిరాజ్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కొండ్రా శంకర్,మాస్ ముఖ్య సలహాదరుడు జనగామ జనార్ధన్,జిల్లా కన్వీనర్ పెరక రాజేశం,జిల్లా కో కన్వీనర్ మాచర్ల నర్సయ్య,పట్టణ అధ్యక్షుడు కండె కరుణాకర్,పట్టణ ఉపాధ్యక్షుడు బాణాల స్వామి,ప్రధాన కార్యదర్శి ముప్పిడి శ్రీనివాస్,రెచవేణి రాజేశం,నాయకులు మంతిని వెంకటేష్,కుమ్మరి అంజయ్య,కాదశి లింగమూర్తి,తీగ్రి బాలకృష్ణ,ఒడ్డపెల్లి ఎల్లేష్, అలవాలా ప్రశాంత్,కళ్లేపల్లి విజయ్, ఈదునూరి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

ఏప్రిల్ 05, నర్సంపేట ప్రజాకలం ప్రతినిది : నల్లబెల్లి మండల కొండాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన గ్రామ శంఖు, భూలక్ష్మీ సమేత, భువనేశ్వరస్వామి (గ్రామ దేవత బొడ్రాయి) ప్రతిష్ట కార్యక్రమంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ భాద్యులు, పార్టీ ముఖ్య నాయకులు, PACS చైర్మన్, ఎంపిటిసి, తాజా మాజీ సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.



## మామిడి రైతులను ఆదుకోవాలి



రాయికల్,ఏప్రిల్ 05(ప్రజాకలం ప్రతినిధి) ఉద్యానవన పంట మామిడి తోటలు సాగు చేస్తున్న రైతులకు గత నాలుగు సంవత్సరాలుగా ఎటువంటి రూపాయి కూడా పంట రాలేదు.వాతావరణ పరిస్థితులు పూత వచ్చినప్పటికీ అది నిలిచి పిందెగా మారకుండానే రాలిపోయింది. కాసిన కొన్ని చెట్లకు తేనె మంచు, మంగు, పండు ఈగ సోకి తినడానికి,అమ్మడానికి వీలు లేకుండా మొత్తానికి మొత్తం నష్టం జరిగింది.రైతులు ఏడాదికి ఒకసారి కాతకు వచ్చే ఈ తోటలను దున్నించడం నీళ్ళు పారించడానికి కుండీలు కాలువలు,పిచికారి మందులు,ఎరువులు ఇలా ప్రతి ఏటా చేస్తున్నప్పటికీ ఒక్కరూపాయి కూడా తీసుకోకుండా నష్టం జరిగింది.గత ప్రభుత్వం ప్రకృతి వనాలు మీద ఉన్న దృష్టి ఉన్న ఉద్యాన వనాలు మీద లేకుండా రైతులను కనీసం పట్టించుకోకుండా ఉంది.నాటిన ఐదు సంవత్సరాలు ఇప్పుడు నడుస్తున్న నాలుగు సంవత్సరాలు మొత్తం గా పంట కాలం నష్టపోయారు.భూమిని ఇతర పంటలకు వినియోగించిన పంటలు సాగవుతుండే అంటూ ఇప్పుడు చాలా రైతులు చెట్లు తీసేసి పంట మార్పిడికి మరలే అవకాశాలు ఉన్నాయి.ఈ ప్రభుత్వం అయినా మామిడి రైతులకు న్యాయం చేయాలని జిల్లా రైతు నాయకులు మెక్కొండ రాంరెడ్డి కోరుతున్నారు.

## చెయ్యి ఎత్తున చోట బస్సు ఆపాలి

**- మెట్ పల్లి డిపో మేనేజర్**



మెట్ పల్లి, ఏప్రిల్ 5 (ప్రజాకలం ప్రతినిధి) :చేయి ఎత్తినచోట బస్సును ఆపి ప్రయాణికులను ఎక్కించుకోవాలని మెట్టుపల్లి డిపో మేనేజర్ తెలిపారు.మెట్ పల్లి డిపో మేనేజర్ కార్యాలయంలో డ్రైవర్ కండక్టర్లతో ప్రగతి చక్రం అవార్డ్స్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మన డిపో ఆదాయం రోజుకి అదనంగా ఒక లక్ష రూపాయలు సంపాదించుటకు ఎలాంటి ప్రయత్నాలు చేయాలని సలహాలను కోరారు. డ్రైవర్ కండక్టర్లని ఉద్దేశించి మన లక్ష్యం..లక్ష అనే నినాదంతో వారికి తగు సూచనలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ట్రా పాసెంజర్స్ ని అదనంగా రాబట్టుకొనుటకు డ్రైవర్ కండక్టర్ల నుండి వారి అభిప్రాయాలు తీసుకున్నారు. ఎక్కడ చేయి ఎత్తిన బస్సు ఆపి ఎక్కించుకోవాలని తెలిపారు.అందులో భాగంగా డిపో మేనేజర్ ట్రాఫిక్ సూపర్ వైజర్, మెకానికల్ సూపర్ వైజర్, టిI3 లు కంట్రోలర్ లు కండక్టర్, డ్రైవర్స్, గ్యారేజి సిబ్బంది పాల్గొనడం జరిగింది

## బాబు జగ్జీవన్ రామ్ కు నివాళి



మెట్ పల్లి, ఏప్రిల్ 5 (ప్రజాకలం ప్రతినిధి) :భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మోహన్ మాట్లాడుతూ సామాజిక న్యాయ సాధనకు అణగారిన వర్గాల అభ్యుదయానికి ఆలు పెరగని కృషిచేసిన సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, టి పి ఓ రాజేంద్రప్రసాద్, ముజీబ్, మెప్మా టిఎంసి సోమడి శివ, నరేష్ ,అశోక్ ,నిజాం, జుబేర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## చలివేంద్రాలను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్





మెట్ పల్లి, ఏప్రిల్ 5 (ప్రజాకలం ప్రతినిధి) : కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ఆదేశాల మేరకు మెట్ పల్లి పట్టణంలో ప్రజలకు తాగునీరు అందించే విధంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ టిపిఓ రాజేంద్రప్రసాద్, ముజీబ్ మెప్మ టీఎంసీ సోమిడి శివ, వాల్గోట్ నరేష్, నిజాం అశోక్ జుబేర్ షకీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమం లో పాల్గొన్న మార్నేని దంపతులు

**- చిన్నారులను అక్షింతలతో ఆశీర్వధించిన రవీందర్ రావు**

ఏప్రిల్ 5 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్/వర్ధన్నపేట) హైదరాబాద్ మేడ్చల్ లోని దేవరయంజల్ ఎం.ఎస్.ఆర్ గార్డెన్స్ లో వర్ధన్నపేట నియోజకవర్గ దమ్మన్నపేట గ్రామానికి చెందిన వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి కుమార్తె అబ్బిడి హాసినిరెడ్డి నూతన వస్త్ర ఫలంకరణ కార్యక్రమం వారి కుమారుడు అబ్బిడి జశ్వంత్ రెడ్డి దోతి కట్టించే కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు వరంగల్ ఉమ్మడి జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



మధిర ఏప్రిల్ 5 ( ప్రజా కలం ప్రతినిధి )మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ కుమార్తె వివాహం ఇటీవల జరిగింది. నూతన వధూవరులను ఆశీర్వదించేందుకు ఈరోజు మర్లపాడు గ్రామానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూరం శెట్టి నాగభూషణం, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, ఎంపీపీ మెండెం లలిత, కౌన్సిలర్ మల్లాది వాసు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, మధిర పట్టణ కాంగ్రెస్ నాయకులు చల్ల శ్రీనివాసరెడ్డి, నిడమానూరి వంశీ, కర్నాటి రామారావు, కర్నాటి అశోక్, పాటిబండ్ల సత్యంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.

పాలేరు ఏప్రిల్ 05(ప్రజా కలం న్యూస్)

నేలకొండపల్లి మండల పరిధిలోని శనివారం భైరవునిపల్లి గ్రామంలో ఏప్రిల్ 5వ తేదీన శుక్రవారం నాడు తెలంగాణ అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో బాబుజగ్జీవన్ రామ్ అంబేద్కర్ యూత్ సహకారంతో బాబుజగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ



సందర్భంగా అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి మాట్లాడుతూ బాబుజగ్జీవన్ రామ్ 50 ఏళ్లపాటు రాజకీయాల్లో ఉన్న గొప్ప వ్యక్తి అని తెలియజేశారు. అనేకమంది తమ సందేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సిద్దెల గురునాథం, సూరేపల్లి జ్ఞాన రత్నం , ఉత్తమ సామజిక సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, పసుమర్తి గురునాథం, బాబు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు ముప్పిడి రమేష్ ,ప్రధాన కార్యదర్శి పెద్దపాక వీరబాబు, పెద్దపాక క్రాంతికుమార్, పెద్దపాక వెంకటేశ్వర్లు, పెద్దపాక బాబు, పెద్దపాక బుడ్డా వెంకటేశ్వర్లు, , పెద్దపాక నాగరాజు, పెద్దపాక వీరబాబు, మాతంగి రత్నం, కుమ్మవరపు భూషణం, పెద్దపాక ముత్తయ్య, కిన్నెర గిరి ప్రసాద్, పూరెల్లి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్ కు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఘన నివాళి.

పాలేరు ఏప్రిల్ 05(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండలం కేంద్రంలోని శుక్రవారంభారత తొలి ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని పాలేరు లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి



పూలమాలవేసి నివాళులర్పించారు. ఆనాడు బడుగు, బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అర్హులందరికీ ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ ఫలాలు అందబోతున్నాయని అన్నారు. పార్టీ శ్రేణులతో సమావేశం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమావేశమై ముచ్చటించారు. అందరి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం వారితోనే కలిసి భోజనం చేశారు. పొంగులేటి యువసేన కబడ్డీ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ జీళ్ళ చెరువులో శ్రీరామనవమిని పురస్కరించుకుని ఈ నెల 14, 15, 16 వ తేదీలలో నిర్వహించనున్న పొంగులేటి యువసేన కమిటీ కబడ్డీ పోటీల బ్రోచర్ ను కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. పాలేరులోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఈ మేరకు నిర్వాహకులతో మాట్లాడారు. విజయవంతంగా పోటీలు నిర్వహించాలని సూచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు.

పాలేరు ఏప్రిల్ 05(ప్రజా కలం న్యూస్,)

ఖమ్మం రూరల్ మండల పరిధిలోని శనివారం రెడ్డిపల్లి మారమ్మ గుడి వద్ద ఉన్న ఫంక్షన్ హాలులో శుక్రవారం దానవాయిగూడెం గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాస్ - పద్మావతి ల కుమారుడు సాయి సంజయ్ కుమార్ - భవ్యశ్రీ ల వివాహానికి ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, దీవించారు. కార్యక్రమంలో శ్రీయుతులు తాళ్లూరి జీవన్ , మోరంపూడి ప్రసాద్, చీకటి రాంబాబు, వధూవరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## బండౌతపురం గ్రామం నుండి బిజెపిలో భారీగా చేరికలు

**- కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే లు వన్నాల శ్రీ రాములు, ఆరూరి రమేష్**

**- కార్యకర్తలను సమీకరించుటలో ముఖ్య పాత్ర వహించిన నేరెల్లి కుమార్**

ఏప్రిల్ 5ప్రజాకలం ప్రతినిది: (వరంగల్/వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం బండవుతపురం గ్రామంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు నేరెల్లి కుమార్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బిజెపిలో చేరిన గ్రామస్తులు.వర్ధన్నపేట మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిజెపిలో చేరికల సమావేశంలో వరంగల్ పార్లమెంట్ భాజపా అభ్యర్థి, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ చేతుల మీదుగా బీజేపి కండువా కప్పి పెద్ద సంఖ్యలో గ్రామస్తులను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అభ్యర్థి ఆరూరి రమేష్ మాట్లాడుతూ మన దేశాన్ని ప్రపంచంలోనే అత్యున్నతమైన స్థానానికి తీసుకువచ్చిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మనస్ఫూర్తిగా సమర్థిస్తూ తనకు తానుగా భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగిందని, గత పది సంవత్సరాలుగా తాను బండవతపురం గ్రామ ప్రజలకు చేసిన సేవలను గుర్తించుకొని తాను తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ తనతో పాటు ఇంత పెద్ద సంఖ్యలో గ్రామస్తులు అందరూ భారతీయ జనతా పార్టీలో చేరడం తనకెంతో సంతోషంగా, ధైర్యంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.తనపై నమ్మకం ఉంచుకుని తనను ఎంపీ అభ్యర్థిగా ప్రకటించి అవకాశం



కల్పించిన ప్రధాని నరేంద్ర మోడీకి మరియు అంతకన్నా మరింత ఎక్కువ నమ్మకంతో అటు నరేంద్ర మోడీ ని మరియు నన్ను సమర్థిస్తూ భారతీయ జనతా పార్టీలో చేరుతున్న మీ అందరికీ కూడా మనస్ఫూర్తిగా సేవలు అందిస్తానని కంటికి రెప్పలా కాపాడుకుంటానని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, ఇతర మండలంలోని వివిధ బాధ్యతలు గల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జీవితం దేశానికే స్ఫూర్తిదాయకం

**పూల మాల వేసి నివాళులు అర్పించిన దళిత రత్న అవార్డు గ్రహీత ఐత మల్లేష్**

ఏప్రిల్ 5 ప్రజాకలం ప్రతినిది: వరంగల్/ రాయపర్తి వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో స్వాతంత్ర సమరయోధుడు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మణీయమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 117 వ జయంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా



నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, దళిత రత్న అయిత మల్లేష్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతియోద్యమంలో పాల్గొన్న బాబుజీ రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా సేవలందించారని స్వాతం త్ర్యంనంతరం తొలి ప్రధానమంత్రి జవలాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కార్మిక సంక్షేమానికి పాటు పడ్డారన్నారు. కార్మిక పక్షపాతిగా గుర్తిం పు పొందిన బాబుజీ రెండు దపాలుగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా సేవల ందించారని మంత్రి తెలిపారు .దేశ వ్యాప్తంగా కరువు తాండవిస్తున్నప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం విజయవంతంలో కీలకపాత్ర పోషించారని ,రైల్వే జాతీయ రవాణా శాఖ మంత్రిగా బాబుజీ తనదైన ముద్ర వేసుకొని అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనకు బాబుజీ పోరాడారని దళితుల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డాడని మంత్రి పేర్కొన్నారు. బాబుజీ స్ఫూర్తితో ప్రజా పాలనలో కొనసాగిస్తున్నామన్నామని ఆయన ఆశయ సాధనకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఆకుల సురేందర్రావు,నాయకులు మాచర్ల ప్రభాకర్, అయిత రామచందర్, మాజీ సర్పంచ్ ఎండి ఉస్మాన్, మల్యాల నరసింహమూర్తి, గబ్బెట బాబు మచ్చ సత్యం, అయిత కుమార్, కోతి వీరన్న సోడపు శ్రీనివాస్, గారే కర్ణాకర్, యూత్ నాయకులు కోతి కళ్యాణ్ పిరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షునిగా వెలిసోజు శ్రీధర్ - ప్రదాన కార్యదర్శిగా దొనకంటి వెంకటేశ్వర్ రావు**



పెద్దపల్లి,ఏప్రిల్ 05:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పాఠశాలల యాజమాన్యాల శ్రేయస్సు,విద్యా, సామాజిక పరమైన అంశాలపై నిరంతరం కృషి చేయుట,పాఠశాల యాజమాన్యాల ఐక్యతను పెంపొందించుటలో భాగంగా తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఏర్పడిందని పలువురు కరస్పాండెంట్లు,నాయకులు అన్నారు.తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్-ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి,జిల్లా సెక్రటరీ బుచ్చిరెడ్డి ల ఆధ్వర్యంలో పట్టణంలోని కాకతీయ టెక్నో పాఠశాలలో ట్రస్మా సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి పెద్దపల్లి మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అద్యక్షునిగా కాకతీయటెక్నో పాఠశాలకు చెందిన వెలిసోజు శ్రీధర్,ప్రదాన కార్యదర్శిగా మాస్టర్ సిద్దార్థ పాఠశాలకు దొనకంటి వెంకటేశ్వర్ రావు,కోశాధికారిగా పల్లవి పాఠశాలకు చెందిన ఎలువాక శోభారాణి లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికై అధ్యక్ష, కార్యదర్శి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించడానికి పూర్తిస్థాయిలో ప్రయత్నం చేస్తామని తెలిపారు.తమ ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండంలోని అన్ని ప్రవైట్ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గోన్నారు.

## బాబు జగ్ జీవన్ రామ్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**- మహనీయుల సేవలు మరువలేనివి, చిరస్మరనీయం**

**- 10వ డివిజన్ కౌన్సిలర్ తుమ్మల రవీందర్**

ఏప్రిల్ 5 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్/వర్ధన్నపేట) డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ, జయంతిని పురస్కరించుకొని వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజక వర్గం, వర్ధన్నపేట మండలం, వర్ధన్నపేట మునిసిపాలిటీ 7 వ,డివిజన్/ కొనపూరం దళిత కాలనీ లో,దళిత కాంగ్రెస్ పార్టీ పక్షాన ,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరు కుడు వెంకటయ్య, వర్ధన్నపేట మునిసిపాలిటీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్ ల ఆధ్వర్యములో బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరుకుడు వెంకటయ్య,తుమ్మల రవీందర్ లు మాట్లాడుతూ వివిధ శాఖల కేంద్ర మంత్రి పదవులు అధిరోహించిన రాజకీయ దురుంద్రుడు,దళిత జనోద్ధరుడు,భారత రాజ్యాంగ పర్షత్ సభ్యుడు,భారత దేశ మొదటి కార్మిక మంత్రి , భారత ఉప ప్రధానిగా సేవలు అందించి పేదలు అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడు స్వాతంత్ర సమర యోధుడు



గా,సంఘ సంస్కర్తగా తన పరిపాలన దక్షతో అఖండ భారత వానికి విశేష సేవలు అందించిన దర్శకుడు జగ్జీవ న్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమములో దళిత కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఐత యాకంతం,హన్మకొండ సుధాకర్,కొండేటి మహేందర్,మండల ప్రధాకార్యదర్శి కార్యదర్శి కొండేటి మధుకర్ లు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా బాబూ జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్,ఏప్రిల్ 05:(ప్రజా కలం ప్రతినిధి) మహానేత భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం 117వ జయంతి వేడుకలు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని పలువురు నాయకులు




కొనియాడారు.అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని వెల్లడించారు.జగ్జీవన్?రాం జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని,దేశ రక్షణ మంత్రిగా బాబూ జగ్జీవన్ రాం వేసిన బాటలు దేశాన్ని సురక్షితంగా ఉంచాయని గుర్తు చేశారు.ఆయన జీవితమంతా దేశం కోసం త్యాగం చేసి,బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు.ఈ జయంతి వేడుకలలో ఎంపిపి నూనెటి సంపత్,జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,ఎంపీటీసీ రావి సదానందం,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు జూపాక ఉమామహేశ్వర్,నాయకులు ఆడేపు రాజు,సోన్నాయి టెంకం శివరామకృష్ణ,సబ్బని రాయమల్లు,అల్లంల దేవేందర్,రాణవేన క్రాంతి,శంకరా మూర్తి, మునీర్,సతీష్,ఆషాడపు సురేష్,పాల రాజేశం,అవునూరి జెగన్ తదితరులు పాల్గొన్నారు.

## టీయన్జీఓస్ అధ్వర్యంలో బాబు జగ్జివన్ రామ్ జయంతి వేడుకలు

**- అనగారిన వర్గాల కై అలుపురుగని పోరాటం చేసిన ఏకైక వ్యక్తి జగ్ జీవన్ రామ్**

**-టీ ఎన్ జి ఓస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్**




ఏప్రిల్ 5 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ ) టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలను నిర్వహించారు. దేశాయిపేట లో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర సమరయోధులు సామాజిక సమానత్వం కోసం అనగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజు వేణుగోపాల్ రాష్ట్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం సహ అధ్యక్షులు లావుడియా హేమానాయక్ ఉపాధ్యక్షులు గద్దల రాజు సహాయ కార్యదర్శి తోట చందర్ రావు, సత్యం, సిటీ అధ్యక్షులు వెలిశాల రాజు, నెక్కొండ యూనిట్ అధ్యక్షులు చిట్ల శ్యాంసుందర్, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆనంద్ రావు,పబ్లిసిటీ సెక్రెటరీ గజ్జల కుమార్, ఆనందం స్వామి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాంబయ్య ,కార్యదర్శి భాను ప్రకాష్,సహ అధ్యక్షులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## బాబు జగ్జివన్ రామ్ జయంతి వేడుకలు

మధిర ఏప్రిల్ 5 ( ప్రజా కలం ప్రతినిధి ) బాబూ జగ్జీవన్ రామ్ జయంతి పురస్కారించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘన నివాళులు భారతీయ సమాజానికి



బాబూ జగ్జీవన్ రామ్ గారు చేసిన సేవలు అపారమైనవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి పురస్కారించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. పాత పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి అవిశ్రాంతంగా చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. జాతీయోద్యమంలో పాల్గొన్న జగ్జీవన్‌రామ్ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని, ఆయనదేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ ప్రసన్న కుమార్, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బాబూ జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

మధిర ఏప్రిల్ 5 ( ప్రజా కలం ప్రతినిధి ) స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త బాబూ జగ్జీవన్ రాం 116 వ జయంతి వేడుకలను మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ. భారత



రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వం, అంటరానితనం నిషేధం, జమీందారీ వ్యవస్థ రద్దు వంటి మౌలిక విషయాలను స్వాతంత్ర్యానికి ముందే ప్రజలకు పరిచయం చేసిన సమతావాది బాబూ జగ్జీవన్ రామ్ అని సామాజిక, రాజకీయ ఉద్యమాలను ఏక కాలంలో నడిపిన యోధుడని, దళితుల అభ్యున్నతికై పని చేస్తూ వారిని సామాజికంగా బలవంతుల్ని కావించే సాంస్కృతిక ఉద్యమాలూ నిర్వహించారని దేశ చరిత్రలో 'బాపూజీ'గా ప్రజలు పిలుచుకున్న నాయకులు ఇద్దరే అని అందులో ఒకరు మహాత్మాగాంధీ కాగా, మరొకరు బాబూ జగ్జీవన్‌రామ్ అని ఆయన సామాజిక న్యాయ సాధకుడిగా యోధునిలా పనిచేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆదూరి అబ్రహం గారు, చల్లా సత్యనారాయణ పల్లపోతు ప్రసాద్ రావు ఇన్ స్టైల్ రాము ,గండూరి రాంబాబు , శీలం శ్రీనివాస్ రెడ్డి, సమీర్ షేక్, టైలర్ చింతల అప్పారావు మురళి ఆర్టీసీ మహేంద్ర ఎలక్ట్రానిక్స్ శీను , వేముల నవీన్ కుమార్ ప్రజలు పాల్గొన్నారు.

# మండలంలో మాయ మవుతున్న గేదెలు

**- పాలేరు గ్రామంలో రెండు గేదలు అపహరణ**

**మండల వ్యాప్తంగా గేదెల దొంగతనాలు**

**-ఒక్కొక్కటి రూ.లక్ష వరకు ధర ఉండడంతో గగ్గోలు పెడుతున్న పాడి రైతులు.**

**పాలేరు ఏప్రిల్ 05(ప్రజా కలం న్యూస్)**

కూసుమంచి శుక్రవారం గేదెల విలువ బాగా పెరిగింది. రూ.50 వేల నుంచి రూ.లక్ష దాటి కూడా వీటి ధరలు ఉన్నాయి. దీంతో దొంగల కళ్ళు వీటిపై పడ్డాయి. ఈ నేపథ్యంలో ఒక ముఠా తయారైనట్టు ఉంది. ఇటీవల పాడిగేదెలు, చూడిగేదెలను ఎత్తుకుపోతున్నారు. బొలేరో, టాటా ఏస్ వంటి వాహనాల మీద



వచ్చి, గేదెలను అందులోకి ఎక్కించి దొంగిలించుకుని పోతున్నారు. గత మూడు నెలల నుంచి ఈ చోరీలు బాగా పెరిగాయి. కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో రైతులు ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, బత్తుల రాంబాబు, వరుసగా గేదెల చోరీలు జరగడంతో రైతులే నిఘా పెట్టారు. వీటిపై ఇప్పటికే కూసుమంచి పోలీసు స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. మండలంలో ఇంకా చాలాచోట్ల ఈ వ్యవహారం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. పెద్ద రైతులు గేదెలకు ప్రత్యేకశాలలు ఏర్పాటు చేస్తారు. కొందరు ఇళ్లలోనే గదులలో కూడా గేదెలను ఉంచుతారు. కానీ చిన్నరైతులు పొలాల్లోనో, కాల్వగట్లు, ఖాళీ స్థలాల్లోనో కట్టేసి ఉంచుతారు. అదను చూసి దొంగలు రెచ్చిపోతున్నారు. పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టాలని రైతులు కోరుతున్నారు.

## పోలీసులతో దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు

### రాయపోల్ ఎస్సై రఘుపతి

దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 05.

విధులు నిర్వహిస్తున్న పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తులను అరెస్టు చేసి రిమైండ్ కు పంపించిన రాయపోల్ ఎస్సై రఘుపతి. వీరాల్లోకెళ్తే గురువారం రాత్రి 9:30 నిమిషాలకు ఉదయపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు




వ్యక్తులు, టెంకంపేట గ్రామానికి చెందిన రామచంద్రం, నాగరాజుతాగిన మైకంలో రాయపోల్ పోలీస్ స్టేషన్కు వచ్చి వీధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందితో గొడవపడి దుర్భసలాడినారని ఆయన తెలిపారు. విధులలో ఉన్న బ్లూ కోర్స్ సిబ్బంది వారికి సర్ది చెప్పే ప్రయత్నం చేయగా వారు వినకపోగా మీరు ఏమి చేయలేరు అంటూ రోడ్డుపైకి వెళ్లి వాహనాల్లో రాకపోకలకు అంతరాయం కలిగించి పోలీసు వారి విధులకు ఆటంకం కలిగించారు. బ్లూ కోర్స్ సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన రాయపోల్ ఎస్సై రఘుపతి. అరెస్టు చేసి వారిని గజ్వేల్ కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ నిందితులను విడిచి రిమాండ్కు పంపించడం జరిగింది. ఇకపైనుండి కూడా ఎవరైనా పోలీస్ సిబ్బందితో దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

మెట్ పల్లి ఏప్రిల్ 5 (ప్రజా కలం ప్రతినిధి):

స్వాతంత్ర సమరయోధుడు, దళిత జన బాంధవుడు, సంఘసంస్కర్త, మన భారతదేశ మాజీ ఉపప్రధాని బాబు జజ్జీవన్ రామ్ జయంతి బీసీ సంఘ



నాయకులు మెట్ పల్లి లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి సి సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా మరియు. కోరుట్ల నియోజకవర్గ సంఘం తరుపున డా బాబు జగ్జీవన్ రామ్ గారి అశయిలు కోనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం జిల్లా కార్యనిర్వహన అధ్యక్షుడు నల్ల, వెంకటేశ్వర్ ,రాష్ట్ర కార్యదర్శి బొమ్మెల శంకర్ బి సి నాయకులు బాలే అజయ్ , సదానందం, జస్ నిర్విరామ్ , మారాం పేల్లి నాగరాజు, శ్రీకాంథ్, అర్మూర్ రంజిథ్, జింద ప్రలాప్, మున్న్యు పిల్ల, రాజు, ఎండి నాగరాజు, బందల కృష్ణమూర్తి మరియుగంజని సూరిష్ తదితరులు బిసి నాయకులందరు పాల్గొన్నారు.

## జన జాతర సభను విజయవంతం చేయాలి

### మండల అధ్యక్షులు పడాల రాములు

దుబ్బాక / దౌల్తాబాద్ ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 05.

ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని దౌల్తాబాద్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల ముందు తుక్కుగూడలో జరిగే బహిరంగ సభలో రాహుల్గాంధీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడితే రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. తర్వాత జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు అధికారంలోకి తీసుకువచ్చారని. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కావడం, ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టేందుకు వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేయడం జరిగిందన్నారు. ఎప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మాటమీద నిలబడుతుందని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. నేడు తుక్కుగూడలో జరగనున్న బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బండారు లాలు, నాయకులు జల్లెల ఎర్రయ్య, సంపత్ రెడ్డి, మల్లారెడ్డి, భద్రయ్య మద్దెల మల్లయ్య, బ్యాగరి రాజు, యేసు, అల్వాల స్వామి తదితరులు పాల్గొన్నారు.



# మెట్ పల్లి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం

**-మృత కాళేభరాన్ని తొలిగించని మున్సిపల్ అధికారులు**

**-చర్యలు తీసుకోవలంటున్న కాలనీ వాసులు.**



**మెట్ పల్లి ఏప్రిల్ 5 (ప్రజా కలం ప్రతినిధి):**

శుక్రవారం రోజున మెట్ పల్లి పట్టణ శివారులో గల ఎస్సి స్మశాన వాటిక వద్ద మృతి చెందిన ఆవును గుర్తు తెలియని వ్యక్తులు పడేసి వెళ్లిపోవడం జరిగిందని ఈ విషయం గుర్తించిన బర్ల సంఘం అధ్యక్షులు సోమిడి మహేందర్ ఉదయం 11:00 గంటలకు సానిటేషన్ ఇంచార్జి కు ఫోన్ చెప్పగా.. జేసిబి ని పంపి ప్రైవేట్ వ్యక్తుల భూమి లో ఖననం చేయబోగా... సోమిడి మహేందర్ వద్దు అని తెల్పడం జరిగిందని సాయంత్రం 5 గంటల సమయం లో సోమిడి మహేందర్,మృతి చెందిన ఆవును తీసేసారని చూడగా చనిపోయిన ఆవు ఖలేభరం అక్కడే ఉండగా ఆవు కాళేబరం అక్కడే ఉన్న విషయాన్ని మరోసారి మున్సిపల్ కమిషనర్ మోహన్ కు తెలుపగా నిర్లక్ష్యంగా మాట్లాడాడని ఈ విషయాన్నీ సంఘాల పెద్ద మనుషులు వచ్చి చెప్పి నిరసన కార్యక్రమం చేయబోయే సమయంలో మెట్ పల్లి మున్సిపల్ అధికారులు స్పందించి ట్రాక్టర్లో ఆవును తీసుకు వెళ్లడం జరిగిందని సోమిడి మహేందర్ తెలిపారు. రోడ్లపై వ్యర్థాలను పాడేసిన పట్టించుకోని మున్సిపల్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి చర్యలు పునరావృత్తం కాకూడదని అన్ని సంఘాల ప్రజలు ఉన్నతాధికారులను కోరుతున్నామని అన్నారు.




## బాబు జగ్జివన్ రామ్ జీవితాన్ని అదర్శంగా తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ యాష్మీన్ భాషా**



**జగిత్యాల ఏప్రిల్ 5 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి):**

బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్రను ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 117వ జన్మదిన వేడుకలను జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ యాష్మిన్ భాషా మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన చేసిన సేవలు భావి తరాల వారికి ఉపయోగపడు తున్నాయని తెలిపారు. ఆయన సమాజం కోసం, అన్నీ వర్గాల సంక్షేమం కోసం విశేష కృషి చేశారని అన్నారు. 40 సంవత్సరాలు రాజకీయ సేవలు అందించారని, 1965 లో గ్రీన్ రెవల్యూషన్ ప్రారంభించారని తెలిపారు.

1971 లో ఇండియా పాకిస్తాన్ యుద్ధ సమయంలో ఆయన రక్షణ మంత్రిగా పనిచేశారని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో ముఖ్య పాత్రను పోషించారని తెలిపారు. అస్పృశ్యత నివారణకై పోరాటం చేశారని తెలిపారు. నిజమైన అర్హత కలిగిన వారికి సహకారం అందించాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.ఎస్.దివాకర మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ చరిత్ర ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. న్యాయం, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. అదనపు కలెక్టర్ వి.రాంబాబు మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ బీహార్ లో జన్మించారని, మూడ నమ్మకాలను రూపుమాపాడారని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని అన్నారు. అదనపు ఎస్పీ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఆయన సేవలు శ్లాఘనీయమని అన్నారు. అయన స్ఫూర్తి తోనే పోలీసు ఉద్యోగం చేస్తున్నానని తెలిపారు. జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్ వందన సమర్పణ చేశారు. అంతకు ముందు కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.లీడ్ బ్యాంక్ మేనేజర్ కోటిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజు, మెప్మా దుర్గపు శ్రీనివాస్ గౌడ్, జిల్లా అటవీశాఖ అధికారి వెంకటేశ్వరరావు,జిల్లా పౌర సంబంధాల అధికారి భీమ్ కుమార్, అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైపులైను మరమ్మత్తులు

**-రెండు రోజులు నీటిని పొదుపుగా వాడుకోండి**

**-కార్యనిర్వహణ ఇంజనీరు జి శేఖర్ రెడ్డి**

జగిత్యాల ఏప్రిల్ 5 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి): మిషన్ భగీరథ పైపులైను మరమ్మత్తుల దృశ్య రెండు రోజులు నీళు ఇవ్వలేమని ఉన్న నీటిని పొదుపుగా వాడుకోమని మిషన్ భగీరథ కార్యనిర్వాహన ఇంజనీరు జి శేఖర్ రెడ్డి అన్నారు ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లా యందు గల కోరుట్ల, జగిత్యాల మరియు ధర్మపురి నియోజక వర్గాల లోని (వెల్గటూరు, ఎండపల్లి మరియు ధర్మపురి మున్సిపాలిటీ మినహాయించి) ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు తెలియజేయునది ఏమనగా, మెట్ పల్లి మండలం లోని వెంకట్రావ్ పేట్ వద్ద ఉన్న మిషన్ భగీరథ ప్రధాన పైపులైను మరమ్మతులు చేయడం జరుగుతోంది. ఇందుకోసం అవసరమైన సామగ్రి హైదరాబాద్ నగరం నుండి సమకూర్చడం జరిగింది. కావున రెండు రోజులు అనగా 06-04-2024, 07-04-2024 తేదీలలో మిషన్ భగీరథ నీరు ఇవ్వలేము. శుక్రవారం రోజు సరఫరా చేయబడిన నీటిని పొదుపుగా వాడుకుంటూ, గ్రామం మరియు మున్సిపాలిటీలలో వున్న బోరు, చేతి పంపులు, బావి నీరు ఉపయోగించుకోనుటకు తగు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోగలరని మనవి మరియు దీనికి అందరూ సహకరించాలని మాయొక్క విజ్ఞప్తి.అని తెలియజేసినారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన వి ఎస్ ఆర్

హైదరాబాద్,ఏప్రిల్05,(ప్రజా కలం ప్రతినిధి)

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బోలాక్పూర్




ఇందిరానగర్ లో వారి విగ్రహానికి శుక్రవారం మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు కార్మిక నాయకులు వి శ్రీనివాస్ రెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర సమరయోధులు బీహార్ లో జన్మించిన సంఘసంస్కర్త,మహా నాయకుడు జగ్జీవన్ రామ్ అని అణగారిన వర్గాల కోసం ఎన్నో ఉద్యమాలను చేశారని వారి అభ్యున్నతికి పాటుపడ్డ మహా నాయకుడు అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నేత శ్రీనివాస్,బండ జుగేందర్, బొమ్మిడి వీరాస్వామి,సిరిగిరి శ్యామ్,కార్తీక్ యాదవ్, సత్యనారాయణ,వెంకటేష్, అరుణ్,రాజేష్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి

మల్కాజిగిరి, ఏప్రిల్05,(ప్రజా కలం ప్రతినిధి)

దేశ మాజీ ఉప ప్రధాని సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు శుక్రవారం మల్కాజిగిరి నియోజకవర్గం ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని వివిధ డివిజన్లో ప్రాంతాలలో నిర్వహించిన జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.అల్వాల్, నేరేడ్మెట్ క్రాస్ రోడ్, మల్కాజిగిరి డివిజన్ లో, వివిధ



డివిజన్ లో బస్తీలలో స్థానిక నాయకులతో కలిసి వేడుకల్లో పాల్గొని వారి విగ్రహానికి పూలమాల వేసి అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహా నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.1935లో అంటరానివారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ యొక్క స్థాపనలో కీలక పాత్ర పోషించాడని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి,జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య,జెఎసి వెంకన్న,శ్రీరామ్ ఉపేందర్, నీలం సతీష్,ఓం రాజ్, వెంకటేష్,పిట్టల శ్రీనివాస్, శ్రీకాంత్,నర్సింగ్,లక్ష్మి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్మోహన్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎల్లారెడ్డి జెడ్పిటిసి ఉషా గౌడ్

**- మెల్లకుంట తండా**

**మాజీ సర్పంచ్ కేస్లీ వసురామ్ నాయక్**

ఎల్లారెడ్డి ఏప్రిల్ 05 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి జడ్పిటిసి సభ్యుడు ఉషా గౌడ్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ ల సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చేస్తున్న అభివృద్ధి పనులకు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట మండలం మండలం మెల్ల కుంట తండా గ్రామ మాజీ సర్పంచ్ కేస్లీ వసరం నాయక్, వార్డు మెంబర్లు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని వారు తెలిపారు.





## వీ-కేర్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

ఎల్లారెడ్డి ఏప్రిల్ 05 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు వి కేర్ హాస్పిటల్ ని ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆస్పత్రి యాజమాన్యానికి సూచించారు. అనంతరం ఆస్పత్రి యాజమాన్యం ఆస్పత్రి ప్రారంభోత్సవానికి సమయం ఇచ్చి వచ్చినందుకు ఎమ్మెల్యేను పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటరామిరెడ్డి, సామెల్ నాగిరెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమామ్, విక్రమ్, సాయిలు, జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

## 'సేవాఘడ్ మహాదీక్ష' కు హాజరైన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



ఎల్లారెడ్డి ఏప్రిల్ 05 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని సోమిర్యాగడ్ తాండ లో శుక్రవారం సేవాలాల్ మాలాదారులు నిర్వహించిన సేవాఘడ్ మహాదీక్ష పూజ కార్యక్రమనికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సేవాలాల్ మాలాధారులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి, భోగ్భండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ మాలాదారులు ఆలయ కమిటీ చైర్మన్ గోవింద్, తొమ్మిది తాండల నాయక్ కార్బరిలు, మాజీ సర్పంచ్లు మాలోత్ లచ్చ నాయక్, లకావత్ రవి, అంగోత్ బద్ది శంకర్, ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా, యూత్ విభాగం అధ్యక్షులు సంతోష్, గణేష్, సర్దార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు దన్సింగ్, సోషల్ మీడియా ఇచ్చార్జీ అజ్మీరా నగేష్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు పుల్సింగ్, యూత్ అధ్యక్షులు మోతిలాల్, ఎంపీటీసీ లక్ష్మి శ్రీను, నాయకులు ఆరిఫ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

ఎల్లారెడ్డి ఏప్రిల్ 05 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలో శుక్రవారం మాజీ భారత ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు అంబేడ్కర్ సంఘం, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాజీ భారత ఉపప్రధాని, దళిత బహుజన నాయకుడు బాబు జాగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డి పెట్ లో గల బాబు జగ్ జీవన్ రామ్ విగ్రహానికి పులా మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన కృషిని కొనియాడారు. అలాగే పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో కూడా బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నేతలు మాట్లాడుతూ రాజ్యాంగంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చట్టాలను రూపకల్పన చేసి హక్కులు అందించడంలో ఆయన తీవ్ర కృషి చేశారన్నారు. కార్మిక శాఖ మంత్రిగా, రైల్వే శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసి బడుగు బలహీన వర్గాల కోసం చట్టసభల్లో పోరాడిన మహనీయుడు అన్నారు. చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా, మంత్రిగా 50 సంవత్సరాల గొప్ప పార్లమెంటరీ నేతగా, 30 ఏళ్లు కేంద్ర మంత్రిగా వివిధ శాఖల బాధ్యతలు దిగ్విజయంగా నిర్వహించిన ఓటు మెరుగని మహానేత బాబు జగ్జీవన్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పద్మారావు, అంబెడ్కర్ సంఘ పట్టణ బాధ్యులు సాయిలు, నాయకులు శివనంది, అంబెడ్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బబ్లూ తో పాటు ఎల్లారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్స్ లు పద్మ శ్రీకాంత్, మంచిర్యాల మహేశ్వరి విద్యాసాగర్, నిల కంఠం, సంఘని బాలమణి పోచయ్య, నునుగొండ శ్రీనివాస్, అంబెడ్కర్ వాదులు మర్లు సాయిబాబా, ప్రభాకర్, సాయిలు, జీవన్, లక్ష్మణ్, తిమోతి, తదితరులు పాల్గొన్నారు.







# దేశాన్ని మోడీ.. జహీరాబాద్ నియోజకవర్గాన్ని బీబీ పాటిల్ దోచేశారు...

- బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కు తన సొంత ఆస్తులను కూడబెట్టడంలో ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదు
- స్వలాభం కోసమే బిజెపిలో చేరిన పాటిల్
- ఎంపీ ఎన్నికల్లో అతడిని చిత్తుచిత్తుగా ఓడించి తగిన గుణపారం చెప్పాలి
- ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు





ఎల్లారెడ్డి (లింగంపేట) ఏప్రిల్ 05 ప్రజా కలం ప్రతినిధి : అటు భారతదేశాన్ని ప్రధాని మోడీ, ఇటు జహీరాబాద్ నియోజకవర్గాన్ని సిట్టింగ్ ఎంపీ, బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్ ఇష్టానుసారంగా దోచేశారని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. శుక్రవారం నియోజకవర్గంలోని లింగంపేట మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిట్టింగ్ ఎంపీ బీబీ పాటిల్ తన ఆస్తుల కోసమే తప్ప ఏనాడూ ప్రజల కోసం పనిచేయలేదన్నారు. బీజేపీ లో ఉంటే ఎటువంటి ఈడి లు రావని సొంత లాభం కోసం మూర్ఖపు బుద్ధితో బీజేపీ లో చేరాడని ధ్వజమెత్తారు. ఏ ఒక్క నాడు కూడా జహీరాబాద్ నియోజకవర్గంలోని యువత భవిష్యత్తు కోసం పార్లమెంట్లో కానీ బయట కానీ మాట్లాడినవా ? ఒక్కరికి అయినా ఒక్క ఉద్యోగం ఇప్పించినవా ? అని ఆయన ప్రశ్నించారు. కనీసం నియోజకవర్గంలో సొంత ఎమ్మెల్యే లతో సరిగ్గా సఖ్యత ఏర్పాటు చేసుకోలేని వ్యక్తి మనకు ఎంపీ గా పనిచేయడం దురదృష్టకరమన్నారు. ఎంపీ నిధుల ద్వారా ఏం పనులు చేశినవ్ బీబీ పాటిల్, ఎక్కడ గుట్ట ఉంటే అక్కడ పోయి చేరే బీబీ పాటిల్ మనక అవసరమా ? అని ఆయన ప్రశ్నించారు. పార్లమెంట్ లో ఏనాడూ అయినా తల పైకి ఎత్తి మాట్లాడినవా ? నియోజకవర్గంలో ఏనాడూ అయిన ఉన్నావా? తెలుగు రాదూ తెలంగాణ పైన కొంచెం కూడా ప్రేమ లేని మనిషి మనకు అవసరమా ? గెలవగానే తెలంగాణ విడిచి ముంబయిలో లో ఉండే కేడి మనకు అవసరమా ? అంటూ తీవ్ర స్థాయిలో విమర్శించారు. నాడు బీఆర్ఎస్, నేడు బీజేపీ మారింది ఏం లేదు గుర్తు తప్ప అన్నారు. 2019 లో నాపై అతి తక్కువ మెజారిటీ గెలిసావ్ అది ఎలా గెలిసావో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఆలోచించాలని, బీబీ పాటిల్ కు ఓటు వేస్తె దోచుకోవడమే ప్రారంభమవు తుందని, గెలిచినా మరుసటి రోజే ముంబై లో ఉంటాడన్నారు. అతడు నియోజకవర్గానికి రాడు, ఉద్యోగాలు ఇవ్వడు, మనల్ని పట్టించుకోడు, మరో ఐదు ఏండ్ల వరకు అతని ముఖం కూడా మనకు కనిపించదన్నారు. కాంగ్రెస్ పార్టీ యువ న్యాయం, యువ వికాసలా ద్వారా యూత్ కి మంచి భవిష్యత్తుని నిర్మించబోతుందని, బీజేపీ కళ్ళబొల్లి మాటలు నమ్మవద్దని, యువత మొత్తం ఒక్కటిగా ఉండి చేతి గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ లో మన జహీరాబాద్ ముద్దు బిడ్డ సురేష్ శెట్కార్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్ మాట్లాడుతూ గతంలో తాను ఎంపీగా నియోజకవర్గంలో ఎన్నో పనులు చేశానని, ప్రస్తుతం మరోసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే మరింతగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని అన్నారు. గత పది సంవత్సరాలు ఎంపీగా పని చేసిన ప్రస్తుత బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్ తన సొంత అవసరాల కోసం తప్ప ప్రజల కోసం ఏనాడూ పనిచేయలేదు అన్నారు.

ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ ప్రజలు ఆలోచించి ఓటు వేసి అతనికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





భిక్కనూరు గ్రామంలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న

## 'బాల హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు'

- నిత్య అన్నదానం, నేడు విగ్రహ ప్రతిష్టాపన



ఎల్లారెడ్డి ఏప్రిల్ 05 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూరు గ్రామంలో గత రెండు రోజులుగా బాల హనుమాన్ స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా రెండవ రోజైన శుక్రవారం ఉదయం 8 గంటలకు శాంతి పాఠము, ఆవాహిత దేవతా పూజ, మూలమంత్ర ఆవాహనము, దాన్యాధివాసము, ఆదివాన హోమములు, గర్త సంస్కారము, పంచనయత హోమము, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి గ్రామ ప్రజలు, భక్త బృందం సభ్యులు భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలతో భిక్కనూర్ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణ సందడి నెలకొంది. ఆలయ పరిసరాలను కాషాయ తోరణాలు, జండాలతో అందంగా అలంకరించారు. భక్తి గీతాలతో గ్రామం హోరెత్తిపోతోంది. మూడవ చివరి రోజు అయిన శనివారం ఉదయం 8 గంటలకు శాంతి పాఠము, ఆవాహిత దేవత పూజ, మూల మంత్ర హోవనము, యంత్ర ప్రతిష్ట, రుద్రపంచ సూక్తాభిషేకము, ధూపదీప మహా నైవేద్యం, మంగళహారతి, మంత్రపుష్పము, బలిపూర్ణాహుతి, తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం రాత్రి భజన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నెలలు గడుస్తున్న ఉపాధి హామీ కూలీలకు రూపాయి అందని వైనం

-డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు



దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 05.

ఉపాధి హామీ పథకంలో ఎర్రటి ఎండలో చేతులకు పొక్కులు వస్తున్నగా నెలలు గడుస్తున్నా పనిచేసిన కూలీలకు రూపాయి అందని నయా పైసా అని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ రాయపోల్ మండల పరిధిలో రాంసాగర్, కొత్తపల్లి గ్రామంలో ఉపాధి హామీ పని చేస్తున్న కూలీల దగ్గరికి వెళ్లిన వేణుకు ఎర్రటి ఎండలో నెలలు గడుస్తున్నా అందని నయా పైసా అని వేణుకు కూలీలు తమ గూడును బాధగా విల్లరించారు. పైసలు రాక మళ్ళీ ఉపాధి హామీ పనికి రావాలంటే కూలీలు నిరాహారకు గురవుతున్నన్నారు. ఎన్ యం యం ఎస్ యాప్ ద్వారా కూలీలకు రెండుసార్లు ఫోటో దిగడం చాలా ఇబ్బందికి గురవుతున్నారని ఎన్ యం యం ఎస్ యాప్ ఆధార్ కార్డు లింక్ను ను వెంటనే రద్దు చేయాలని కూలీల తరఫున డిమాండ్ చేస్తూ రాయపోల్ మండలానికి చెందిన టెంకంపేట్ గ్రామంలో ఉపాధి హామీ చేసిన పైసలు రాక గ్రామంలో ఉపాధి హామీ పనికి వెళ్లక గ్రామంలో పని ఆగిపోయిన పరిస్థితి ఉందన్నాడు.

వెంటనే రాయపోల్ సంబంధించిన పెండింగ్ పేమెంట్స్ చెల్లించి ఉపాధి హామీ పని అన్ని గ్రామాల్లో యధావిధిగా నడిచే విధా నాన్ని కొనసాగించి కూలీలకు ఉపాధి హామీ పనిలో చేసిన పెండింగ్ డబ్బులు కూలీల ఖాతాలో చెల్లించాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో రాంసాగర్, కొత్తపల్లి ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం


-జగ్జీవన్ రామ్ కుమార్తె మీరా కుమార్ స్పీకర్ గా తెలంగాణ బిల్లుకు ఆమోదం

-వారిద్దరు చరిత్రలో నిలిచిపోతారు

-నేటి నాయకులు జగ్జీవన్ రామ్, మీరా కుమార్ లను ఆదర్శంగా తీసుకోవాలి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 05, ప్రజా కలం ప్రతినిధి:**

బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో జయంతి



వేడుకలు నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి సతీష్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ నీతి నిజాయితీ, ధర్మానికి కట్టుబడి రాజకీయాల్లో కొనసాగారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె మీరా కుమార్ లోక్ సభ స్పీకర్ గా ఉన్న సమయంలోనే తెలంగాణ బిల్లు పార్లమెంట్ లో ఆమోదం పొందిందని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో బాబు జగ్జీవన్ రామ్ తో పాటు ఆయన కుమార్తె మీరా కుమార్ చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్, మీరా కుమార్ లాంటి ఆదర్శ నేతలను ఇప్పటి నాయకులు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్, ఈ సంజీవరావు, సీనియర్ నాయకులు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, రఘు, సంతోష్, హాసీ టౌచర్, నల్లికాంత్, శ్రీధర్, మోయిస్, సీనియర్ నాయకురాలు పుష్ప రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్

దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 05.

బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాల కోసం ప్రతీ ఒక్కరు పాటుపడాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర నర్సింలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం రాయపోల్ అంబేడ్కర్ విగ్రహం వద్ద జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. దూరదృష్టితో ఆనాడే జగ్జీవన్ రామ్ రైతు ప్రయోజన పనులు చేశార న్నారు. దేశ ఉపప్రధానిగా పని చేశారని గుర్తు చేశారు. మహనీయులను మనం అనుసరించి వారి ఆశయాలను పాటించాలన్నారు. బాబు జగ్జీవన్ రామ్ను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలన్నారు. అలాగే మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామంలో అంబెడ్కర్ విగ్రహం వద్ద బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు పెయింటర్ రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కర్ణాకర్, మల్లేశం, శ్రీకాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి, లక్ష్మణ్, గోపి, రమేష్, దాసు, మల్లేష్, కృష్ణ, బిక్షపతి తదితరులు ఉన్నారు.





# మృణాల్ గేమ్ ఛేంజింగ్ ఆఫర్?

మృణాల్ ఠాకూర్ దక్షిణాదిలో భారీ డిమాండ్ ఉన్న కథానాయిక. బాలీవుడ్ లోను భారీ అవకాశాలు అందుకుంటోంది. సీతా రామం, హాయ్ నాన్న వంటి చిత్రాలు అనూహ్య విజయాలు సాధించడంతో మృణాల్‌కు తెలుగు చిత్రసీమ నుంచి వరుసగా సినిమా ఆఫర్లు వస్తున్నాయి. అయితే దక్షిణాదిన ఎన్ని అవకాశాలు వస్తున్నా కానీ, బాలీవుడ్‌లో తనదైన ముద్ర వేయడంపై ఈ బ్యూటీ దృష్టి సారించిందని కథనాలొస్తున్నాయి. తాను పాత్రల విషయంలో సెలక్టివ్ గా ఉంటున్నానని మృణాల్ తాజా ఇంటర్వ్యూలో వెల్లడించింది. చూస్తుంటే మునుముందు మరిన్ని ప్రయోగాత్మక చిత్రాల్లో ఆకట్టుకునే పాత్రల్లో మాత్రమే మృణాల్ నటించాలని భావిస్తోందని అర్థమవుతోంది. ఇలాంటి సమయంలో మృణాల్ తదుపరి కళాత్మక చిత్రాల దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీతో కలిసి పని చేయనుంది. ఇది పీరియాడికల్ డ్రామాతో రూపొందనున్న సినిమా అని తెలుస్తోంది. ప్రస్తుతం విజయ్ దేవరకొండతో ఫ్యామిలీ స్టార్ సినిమాని ప్రమోట్ చేస్తున్న మృణాల్ ఈ విషయాన్ని మరోసారి ఖరారు చేసింది. భన్సాలీతో ఆఫర్ అంటే అది గేమ్ ఛేంజింగ్ మూవీ అని భావించాలి. భారీ సెట్లు, కాస్ట్యూమ్స్, పాత్రలో డెప్త్, నటన పరంగా ఇన్ డెప్త్ పెర్ఫామెన్స్.. వెరసి నటీనటుల గేమ్ ని పూర్తిగా మార్చేసే ఛాలెంజింగ్ డైరెక్టర్ సంజయ్ లీలా భన్సాలీ. అతడి దర్శకత్వంలో ఒక్కసారి నటించినా గొప్ప పేరొస్తుందని నటీనటులు భావిస్తుంటారు. ముఖ్యంగా ఆలియా, ప్రియాంక చోప్రా, దీపిక పదుకొనే, ఐశ్వర్యారాయ్ వంటి స్టార్లకు మరపురాని పాత్రల్లో అవకాశాలు కల్పించిన భన్సాలీ ఇప్పుడు మృణాల్ కు అదే స్థాయి ఆఫర్ ని అందిస్తున్నాడు. భన్సాలీ తదుపరి వేశ్యావాటిక నేపథ్యంలో రూపొందిస్తున్న చిత్రంలో మనీషాకొయిలారా, అదితీరావ్ హైదరీ సహా పలువురు అందగత్తెలు అవకాశం అందుకున్న సంగతి తెలిసిందే.




# ఆరెంజ్ లో ఓ రేంజ్ లో మెరిసావ్!

ప్రగ్యా జైశ్వాల్ కంచెలు తొలగించి అందాల విందులు చేసిన సందర్భాలు కోకొల్లలు. కొత్త ఫోటో షూట్ల లో టెంప్టింగ్ ఎలివేషన్స్ లో గ్లామర్ డాల్ గా మత్తెక్కించడం ఈ హాట్ బ్యూటీ ప్రత్యేకత. సందర్భాన్ని బట్టి చిచ్చర పిడుగులా చెలరేగుతుంది. డిజైనర్ వేర్స్.. బికినీ..టూపీస్ పీస్ ..థై ఎలివేషన్స్ దుస్తుల్లో అగ్గిరాజేయడం ప్రగ్యాలో మరో యాంగిల్. తాజాగా అమ్మడు ఆరేంజ్ రంగు ఔట్ ఫిట్ లో ఓ రేంజ్ లో వేడిక్కించే ఫోటోతో నెటి జనుల ముందుకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా ఆరెంజ్ రంగు ఔట్ ఫిట్ లో అమ్మడు మిరుమిట్లు గొలుపుతుంది. ఈ పిక్ లో ఎద అందాలు అంతే హైలైట్ అవుతున్నాయి. విరబూసిన కురుల అందాలతో...కొంటె చూపుల కోనంగిలా మైమరిపిస్తోంది. 33 లోనూ 25 ఏళ్ల నవ నాయికలా మురిపించేస్తుంది. ప్రగ్యా ముఖంలో చిరునవ్వు కుర్రాళ్లని మరింత ఆకర్షిస్తుంది. ఇప్పటికి అదే బ్యూటీని మెయింటెన్ చేస్తూ యువతంతా నా వెంటే ఉన్నార నిపిస్తుంది. ప్రగ్యా కూడా మంచి పిట్ నెస్ ఫ్రీక్ అన్న సంగతి తెలిసిందే. వారానికి ఐదు రోజులు తప్పకుండా జిమ్ చేస్తుంది. హెవీ వెయిట్స్ సైతం సునాయాసంగా ఎత్తేస్తుంది. జంక్ పుడ్ కి దూరంగా ఉంటుంది. ప్రస్తుతం ఈ ఫోటో ఇన్ స్టాలో వైరల్ గా మారింది. పిక్ చూసి తనివితీరడం చూపరుల వంతైంది. ఇక అమ్మడి కెరీర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. మిర్చి లాంటి కుర్రాడు నుంచి సన్నాఫ్ ఇండియా వరకూ పడతా లేస్తా సినిమాలు చేసింది. ఆ తర్వాత బాలీవుడ్ లోనూ లాంచ్ అయింది. ఈ రెండు భాషలకంటే బెటర్ గా తెలుగులోనే సినిమాలు చేసింది. అలాగే అనుకున్నట్లుగానే తన తొమ్మిదేళ్ల క్రితం నాటి కల నిజమయ్యే మరో అవకాశం అందుకుంది. అక్షయ్ కుమార్ ..తాప్సీ ..వాణీ కపూర్ నటిస్తోన్న ఖేల్ ఖేల్ మే చిత్రంలో ప్రగ్యా అవకాశం అందుకుంది. ఇందులో అమ్మడు ఓ కీలక పాత్ర పోషిస్తుంది. అక్షయ్ కుమార్ తో పోటా పోటీ సన్నివేశాలున్నాయని సమాచారం.

# అనుపమ అలాగే కంటున్యూ అవుతుందా?

మాలీవుడ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. పెర్మార్మెన్స్ ఓరియేంటెడ్ పాత్రలు చేసినంత కాలం అమ్మడికి తగిన గుర్తింపు దక్కలేదు. 'ప్రేమమ్' నుంచి 'రాక్షసుడు' వరకూ అదే పంథాలో కొనసాగింది. వాటిలో కొన్ని విజయాలున్నా గ్లామర్ పాత్రల్ని మించిన ఐడెంటిటీ అయితే దక్కలేదు. దీంతో లాభం లేదనుకున్న అమ్మడు అప్పటివరకూ ఉన్న రూల్స్ అన్నింటిని ఒక్కసారిగా బ్రేక్ చేసింది. 'రౌడీబోయ్స్' లో అమ్మడు గ్లామర్ క్వీన్ గా ఆకట్టుకుంది. ఇంటిమేట్ సన్నివేశాలు.. పెదవి ముద్దులతో బోల్డ్ బ్యూటీలకు తానేం తక్కువ కాదని ప్రూవ్ చేసింది. ఇటీవల రిలీజ్ అయిన 'టిల్లుస్క్వేర్' తో అనుపమని మించిన బోల్డ్ బ్యూటీ ఎవరు? అనిపించేలా చెలరేగింది. ఇంగ్లీష్ బ్యూటీలు..బాలీవుడ్ బ్యూటీలు పెదవి ముద్దుల్లో ఎంతలా ఒదిగిపోతారో? అంతకు మించి అనుపమని! అని రుజువు చేసింది. ఈ రెండు సినిమాల మధ్యలో 'కార్తికేయ-2' లో డీసెంట్ రోల్ పోషించి పాన్ ఇండియా లోనూ ఫేమస్ అయింది. అయితే అనుపమ జర్నీ ఇకపై ఎలా ఉంటుంది? అన్నది ఆసక్తికరం. ఇప్పటిలాగే గ్లామర్ బ్యూటీగా కొనసాగుతుందా? మళ్లీ పెర్మార్మెన్స్ ఓరియేంటెడ్ చిత్రాల వైపు వెళ్తుందా? అన్నది చూడాలి. టిల్లుస్క్వేర్ విజయంతో భవిష్యత్ లో ఎలాంటి అవకాశాలు అందుకుంటుంది? అన్నది అంతే సస్పెన్స్ గా మారింది. సాధారణంగా ఏ హీరోయిన్ అయినా సక్సెస్ ఫాంని కొనసాగించడానికే చూస్తుంది. దర్శక-నిర్మాతలు అలాంటి వారిని వదులకోరు. మరి అనుపమ కెరీర్ ని ఎలా ప్లాన్ చేసుకుంటుందో చూడాలి. ప్రస్తుతానికి అనుపమ చేతిలో కొత్త అవకాశాలైతే లేవు. మాలీవుడ్ లో మాత్రం ఓ సినిమాలో నటిస్తుంది. తమిళ్




లోనూ కొన్ని సినిమాలు చేసింది. కానీ ఈ రెండు ఇండస్ట్రీలు కంటే టాలీవుడ్ లోనే బాగా ఫేమస్ అయింది. మరి ఈ వ్యత్యాసం ఆధారంగా ఇక్కడే కెరీర్ ని మరింత సీరియస్ గా ముందుకు తీసుకెళ్తుందా? లేదా? అన్నది చూడాలి.

# అనసూయ ఇచ్చి పడేసిందిగా!

అనసూయ.. అనూహ్యంగా బుల్లితెరకు గుడ్ బై చెప్పేసి వరుస సినిమాలతో ప్రస్తుతం దూసుకుపోతోంది. గతేడాది విమానం మూవీతో అలరించిన ఈ బ్యూటీ.. ఇటీవల రజాకార్ సినిమాతో మెప్పించింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప-2తో త్వరలో సందడి చేయనుంది. ఇటీవల తన షూటింగ్ పార్ట్ కంప్లీట్ చేసిందని టాక్. యాంకర్ గా కెరీర్ స్టార్ట్ చేసిన అనసూయ.. రంగస్థలం, పుష్ప సినిమాలతో నటిగా మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఇక సినిమాలు చేస్తూనే.. సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటోంది. ఫ్యామిలీ ఫొటోస్, సినిమా అప్డేట్స్ షేర్ చేస్తుంటోంది. ట్రెండీగా ఫోటోలు దిగుతూ పోస్టులు పెడుతుంటోంది. గ్లామర్ షోతో పాటు తన పై ట్రోల్స్ చేసిన వారికి గట్టిగా కౌంటర్లు కూడా ఇస్తుంటోంది. తన పేరును యూజ్ చేస్తూ కామెంట్స్ చేస్తే దిమ్మతిరిగిపోయే రిప్లైలు ఇస్తుంటోంది. తాజాగా ఇలాంటిదే జరిగింది. టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండను ఉద్దేశించి ట్వీట్ చేశాడు ఓ నెటిజన్. ఆ ట్వీట్ చివరలో అనసూయను ఆంటీ అని ప్రస్తావించాడు. ఇది చూసిన అనసూయ ఫుల్ ఫైర్ అయింది. తనదైన స్టైల్ లో ఆ నెటిజన్ కు కౌంటర్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ టాపిక్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారింది. ఇంతకీ అనసూయ ఏమందంటే? "ఎందుకు కార్తిక్ గారు నన్ను అస్తమానం లాగుతుంటారు.. ఎవరు ఏం మాఫియా చేస్తున్నారో ఇప్పటికే నేను ఎప్పుడో చెప్పి చెప్పి వదిలేశాను. అనవసరంగా నేనే హైప్ ఇస్తున్నానని నిజమేనేమో అని వదిలేశాను.. నేను కూడా తెలంగాణ బిడ్డనే.. కానీ నాకు సింపతీ అక్కర్లేదు.. నాకు నా మీద నమ్మకం.. నా దేవుడి మీద నమ్మకం.. మా అమ్మానాన్నలు నాకిచ్చిన విలువలు, పెంపకం నన్ను నా దృష్టిలో ఎప్పుడూ దిగజారనివ్వవు" అని తెలిపింది. 'ఇప్పుడు ఈ ట్వీట్ ను కూడా తమ స్వార్థానికి వాడుకున్నా నేను ఆశ్చర్యపోను. కానీ నాకు వాళ్లకు ఎటువంటి సంబంధం ఎప్పుడూ లేదు. ఇప్పుడూ లేదు.. అన్నట్లు.. నాకు తెలిసి మీరు నేను చుట్టాలు అస్సలు కాదు.. నేను మీకు ఆంటీ కానేమో. మీ ఇంట్లో ఒకసారి అడిగి చూడండి మీకు తెలియకుండా రిలేషన్స్ ఉన్నాయేమో. ఎందుకంటే నాకు చుట్టాలైతేనే ఆ పలకరింపులు ఉంటాయని పెద్ద వాళ్లు నేర్పించారు. ఎనీవే.. విషింగ్ యూ వెల్ అండి" అంటూ కౌంటర్ ఇచ్చింది అనసూయ.






# పుష్ప 2 నుంచి రష్మిక వచ్చేసింది

సుకుమార్ దర్శకత్వంలో టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం పుష్ప-2 . పుష్ప ఫస్ట్ పార్ట్ ఓ రేంజ్ లో బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో ఇప్పుడు దానికి సీక్వెల్గా పుష్ప-ది రూల్ను తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఇక ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా టీజర్ ఏప్రిల్ 8న విడుదల కానుండగా మాస్ జాతర మరో నాలుగు రోజుల్లో అంటూ పుష్ప టీమ్ ట్వీట్ చేసింది. అయితే.. ఇవాళ రష్మిక బర్త్ ఉంది. ఈ తరుణంలోనే శ్రీవల్లి లుక్ రిలీజ్ చేశారు.



# పెంచిన పెన్షన్ వెంటనే ఇవ్వాలి.

## .ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్.

సంస్థాన్ నారాయణపురం: ఏప్రిల్ 5.ప్రజా కలం.

వికలాంగులకు పెంచిన పెన్షన్ డబ్బులను వెంటనే అందజేయాలని ఎన్పిఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పుట్టపాక గ్రామంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఉపేందర్ మాట్లాడారు .వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు రూ.6వేల పెన్షన్ పెంచి 100 రోజులు లోపు అందజేస్తామని చెప్పినట్లు గుర్తు చేశారు. ప్రతి వికలాంగునికి అంతోదయ రేషన్ కార్డు అందజేసి 35 కిలోల బియ్యం ఇవ్వాలన్నారు.వికలాంగులకు అందరికీ ఉచిత బస్సు పాసు సౌకర్యం కల్పించాలన్నారు.మహిళా వికలాంగులకు గ్రామాలల్లో ఇంటిదగ్గర కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.అన్ని రకాల పరికరాలు అందజేయాలన్నారు. వికలాంగులకు బ్లాక్ లాక్ పోస్టులు వెంటనే భర్త చేసి ఉద్యోగ అవకాశ కల్పించాలన్నారు. నిరుద్యోగ భృతి కింద రూ.6వేలు ఇవ్వాలన్నారు.ఉపాధి హామీ పథకంలో వికలాంగులకు జాబ్ కార్డు ఇచ్చి 200 రోజులు తేలికపాటి పని కల్పించాలన్నారు. రోజుకు రూ.600 ల కూలి ఇవ్వాలన్నారు. వ్యాపారం చేసుకోవడానికి బ్యాంకు ద్వారా ఎలాంటి షర్తులు లేకుండా పూర్తి సబ్సిడీతో 10 లక్షల రూపాయలు రుణం ఇవ్వాలన్నారు.అనంతరం పుట్టపాక గ్రామ నూతన కమిటీ ఎన్ను కున్నారు గౌరవ అధ్యక్షులు గా పిట్ట శ్యాంసుందర్, అధ్యక్షులుగా జోకు వెంకటేశం, ఉపాధ్యక్షులుగా కుక్కల వెంకటయ్య, కార్యదర్శిగా ఆడెపు గాంధీబాబు,సహాయక కార్యదర్శిగా జోకు శంకరయ్య, కోశాధికారిగా జోకు జ్యోతిబాస్,లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి జిల్లా ఉపాధ్యక్షులు పిట్ట శ్యామసుందర్,జిల్లా కమిటీ సభ్యులు జోకు స్వామి, నాయకులు జోకు వెంకటేశం, ఆడెపు గాంధీ బాబు,జోకు జ్యోతిబాస్, కుక్కల వెంకటయ్య,జోకు శంకరయ్య,జోకు జంగయ్య,కుక్కల వెంకటయ్య,చుక్క మారయ్య,కొంగరి సత్తయ్య,జోకు శంకరయ్య,ఐతురాజు లింగస్వామి,ఈదుల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలీ బ్యాడ్మింటన్ కోర్ట్ ను ప్రారంభం




ప్రజాకలం/కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ లోని శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన ర్యాలీ బ్యాడ్మింటన్ కోర్టును నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తో కలిసి బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజలకు సేవలను అందించి వారి నుండి మన్ననలు పొందాలని సూచించారు. మరియు వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెలు బాల్ రెడ్డి, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ సర్గారి భీమ్ రెడ్డి, నాయకులు సర్గారీ రంగా రెడ్డి, సర్గారి రవీందర్ రెడ్డి, మాదాస్ నరేష్, కొసరు రవి, మల్లేష్, నిజాంపేట్ సోషల్ మీడియా కన్వీనర్ విద్యాసాగర్, నిర్వాహకులు అన్వేష్, సాగర్, చైతన్య, సాయి కిరణ్ లు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు

ప్రజాకలం/కుత్బుల్లాపూర్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప వద్ద జగ్జీవన్ రామ్ 117 జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ అధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమనికి అతిథిగా సీపీఐ రాష్ట్ర నాయకులు కె. ఏసు రత్నం హాజరైయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ... అణగారిన వర్గాల పెన్నిధి, పరిపాలనాదక్షుడు డా. బాబూ జగ్జీవన్ రామ్. స్వాభిమానానికి , కార్యదీక్షకు, పోరాట పటిమకు, సంస్కర్త హృదయానికి, గొప్ప నాయకత్వానికి బాబూ జగజ్జీవన్ రామ్ ప్రతీక అన్నారు. ప్రత్యేకంగా కుల రాజకీయ వివక్షల పై బాబుజీ తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. అగ్రశ్రేణి నాయకులు సైతం స్ఫూర్తినిచ్చే ఆదర్శ వ్యక్తిత్వం బాబూ జగ్జివాన్ రామ్ దన్నారు. జగ్జీవన్ రామ్ బీహార్లో ఆరా పట్టణానికి దగ్గర వున్న చాంద్వా గ్రామంలో 1908 ఏప్రిల్ 5వ తేదీన జన్మించారు. బసంతిదేవి, శోభ రామ్ జగ్జివన్ రామ్ తల్లితండ్రులు. జగ్జీవాన్ రామ్ స్కూక్కి వెళ్ళే నాటికి, చర్మకరులు, పాకి వృతి వారు మొదలు దళిత కులాల ప్రజలు దుర్భరమైన అంటరానితనం బానిసత్వంలో నలిగిపోతూ వుండేవారు వారి కోసం ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి దాని కోసం అహర్నిశలు శ్రమించారని గుర్తు చేశారు. దాదాపు 30 సం,రాలు కేంద్ర ప్రభుత్వంలో అనేక శాఖలో మంత్రిగా చూడాలని ఘనత కేవలం బాబూ జగ్జివన్ కే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో మోహన్ రెడ్డి, వెంకటేష్, శేషయ్య, మోహన్, నారాయణరెడ్డి, పరమేష్, రాజయ్య, మల్లేష్, పుష్పమ్మ, యాదమ్మలు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

గజ్వేల్:05 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన లో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహార పంపిణీ శుక్రవారం 280 రోజులకు చేరుకుంది ఈరోజు ఆర్యవైశ్య నాయకులు దొంతుల సత్యనారాయణ, గోలి సంతోష్ జన్మదిన పురస్కరించుకొని, అల్పాహారంతో పాటు, బిర్యానీ, అరటి పండ్లు, బ్రెడ్ ,బిస్కెట్స్




,పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గుడాల రాధాకృష్ణ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవాన్ని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రభుత్వ దావఖానలో ప్రతిరోజు అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుందని సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్, లయన్ నాగేందర్, లయన్ ఎల్లం రాజు, శ్రీధర్, కాశీనాథ్, గందే సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# మెదక్ ఎంపీగా నీలం మధు గెలుపు ఖాయం - ఎలక్షన్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం:05 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

మెదక్ ఎంపీ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు అఖండ విజయం ఖాయమని మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి అన్నారు శుక్రవారం సిద్ధిపేట జిల్లా తూప్రాన్ లో సీనియర్ నాయకుడు ఎలక్షన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు అఖండ విజయం ఖాయమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో సబండ వర్గాల అభివృద్ధి ధ్యేయంగా కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని రాబోయే ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్, బీజేపీ పార్టీలకు ప్రజలు ఓటు వేసే పరిస్థితిలో లేరని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు అందరి మద్దతు ఉందని ముదిరాజ్ బిడ్డ నీలం మధు గెలుపు ఖాయమని అన్నారు అలాగే ఇటీవల బిఆర్ఎస్ పార్టీలో తనకు సముచిత న్యాయం కలగలేదని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి దౌత్యం తో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందని నాకు పదవుల మీద ఎలాంటి ఆశ లేదని ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందని అన్నారు



# తోటి విలేఖరికి మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ (518) సహాయం

మల్కాజిగిరి,ఏప్రిల్05,(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి ఓ తెలుగు దినపత్రికలో విలేఖరిగా పని చేస్తున్న నూనెముంతల రాజుగౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదాని గరయ్యాడు. ముంచేతికి,పలు చోట్ల ఆయనకు గాయాలవడంతో పాటు మణికట్టు క్రింద భాగం విరిగింది.వైద్య చికిత్స నిమిత్తం మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ (518) ఆధ్వర్యంలో బాధితుడు రాజు గౌడ్ కు



రూ.14500 చెక్కు అందజేశారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.బాలరాజు వై.విశాల్ మాట్లాడుతూ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఆపదలో ఉన్న విలేకరుల చేయుతనందించే విధంగా ప్రెస్ క్లబ్ కృషి చేయనుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు సునీల్ రెడ్డి,రవి యాదవ్,మనోహర్,లవ కుమార్,శివకుమార్,శ్రీకాంత్, చావా శంకర్,పవన్, సంగమేశ్వర్,కుమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మేనిఫెస్టోపై కిషన్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు..

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన విషయం తెలిసిందే. రైతులు, మహిళలు, యూత్ టార్గెట్‌గా ఈ మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం విడుదల చేసింది. దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో నోట్ల ముద్రణ ఏమైనా చేస్తారేమో... తెలియడం లేదని వ్యంగ్యాస్త్రాలు పేల్చారు. శాసనసభ ఎన్నికల్లో డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన అనేక హామీలను ముందుగా కాంగ్రెస్ అమలు చేయాల న్నారు.యూత్ డిక్లరేషన్, మహిళ డిక్లరేషన్, ఎస్సీ.. ఎస్టీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలు ముందుగా అమలు చేయాలన్నారు. దళితుడని బాబూ జగ్జీవన్ రామ్‌ను ప్రధాని కాకుండా కాంగ్రెస్ అడ్డుకుం దన్నారు. కాంగ్రెస్ అప్రజాస్వామిక విధానాలను జగ్జీవన్ రామ్ వ్యతిరేకించారన్నారు. ప్రజల హక్కులను పరిరక్షించటానికి జగ్జీవన్ రామ్ పోరాటం చేశారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# చేనేత సమస్యలను పరిశీలించిన హర్షిత్ గోపాల్ ఐఏఎస్ మినిస్టర్ ఆఫ్ టెక్స్టైల్ అడ్వైజరి ఆఫ్ టెక్స్టైల్ ఫైనాన్స్.

భూదాన్ పోచంపల్లి : (ప్రజా కలం)

భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో చేనేత కార్మికుల స్థితిగతులను పరిశీలించడానికి శుక్రవారం చేనేత కార్మికుల గృహాలు టూరిజం పార్క్ బోధన్ గంగోత్రి స్థలాలను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా చేనేత రంగంలో కార్మికుల మనుగడ అభివృద్ధి కొరకు ఏ విధమైన చర్యలు తీసుకుంటే వారు అభివృద్ధి చెందుతారని అంశాలను ఆయన పరిశీలించారు వీరితోపాటు అధ్యక్షుడు భారత లవ్ కుమార్ మాజీ అధ్యక్షుడు తడక రమేష్ గౌరవాధ్యక్షులు కర్నాటి బాలరాజు తో పాటు చేనేత కార్మిక సంఘం అధ్యక్షురాలు మెరుగు శశికళ నాయకులు అంకం పాండు తదితరులు పాల్గొన్నారు






# మృతుని కుటుంబానికి ఆర్ధిక సాయం

వలిగొండ ఏప్రిల్ 6 ప్రజాకలం: మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన బొడ్డు నర్సింహ గురువారం అనారోగ్యంతో మృతి చెందగా అంత్యక్రియల ఖర్చు నిమిత్తం వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నరసింహ,మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కొమిరే యాదయ్య దుబ్బ చంద్రయ్య,శంకర్, ప్రకాష్,రాము,శ్రీకాంత్,నవీన్, మధు,తదితరులు ఉన్నారు

# మహనీయుడు.. బాబు జగ్జీవన్ రామ్

వలిగొండ ఏప్రిల్ 6 ప్రజాకలం:అంటరానితనం నిర్మూలనకు ఎంతగానో కృషి చేసిన మాజీ ఉప ప్రధాని,దివం గత బాబు జగ్జీవన్రామ్ మహనీయుడని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు.వలిగడ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్



చౌరస్తాలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 117 వ అధ్యాయం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జయంతిని పురస్కరించుకొని భూమి పూజ చేశారు. అనంతరం ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.పట్టుదల నిండిన ఆత్మ విశ్వాసంతో అడుగులు వేస్తూ తన రాజకీయ జీవితాన్ని ఆదర్శ ప్రాయంగా కొనసాగించారన్నారు.జగ్జీవన్ రామ్ యావత్ భారత ప్రజానీకం గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి దుబ్బ దానయ్య, మండల అధ్యక్షులు పల్లెర్ల రాంచందర్, బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి,బిక్షపతి కందుల అంజయ్య,రాపోలు పవన్ కుమార్,దుబ్బ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రంగంలోకి మళ్లీ సీబీఐ..

## కవితను ప్రశ్నించేందుకు అనుమతి కోరుతూ పిటిషన్!

దిల్లీ: దిల్లీ మద్యం విధానం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో గత నెలలో అరెస్టయిన భారాస ఎమ్మెల్సీ కవితను ప్రశ్నించేందుకు అనుమతి కోరుతూ దిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తిహాడ్ జైలులో ఉన్న ఆమెను ప్రశ్నించేందుకు అనుమతి ఇవ్వాలని కోరింది. ఈ కేసుకు సంబంధించి గతేడాది డిసెంబర్‌లో హైదరాబాద్‌లోని కవిత నివాసంలోనే సీబీఐ అధికారులు కవితను విచారించిన విషయం తెలిసిందే. దిల్లీ మద్యం కేసులో ముడుపులు చేతులు మారాయని, మద్యం విధానం రూపొందించిన ప్రైవేటు వ్యక్తులకు లబ్ధిచేకూరేలా వ్యవహరించారన్న ఆరోపణలపై కేంద్ర హోంశాఖ ఆదేశాలతో సీబీఐ తొలుత కేసు నమోదు చేసింది. ఇప్పటికే కవితను సీబీఐ విచారించగా.. గత నెల 15న ఈడీ అధికారులు ఆమెను అరెస్టు చేశారు. పది రోజుల పాటు కస్టడీకి తీసుకొని ప్రశ్నించారు. విచారణ ముగియడంతో ప్రస్తుతం ఆమె జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తిహాడ్ జైలులో ఉన్నారు. ఈ క్రమంలో దర్యాప్తులో భాగంగా మరోసారి కవితను ప్రశ్నించేందుకు ప్రత్యేక పిటిషన్ వేసి అనుమతి ఇవ్వాలని సీబీఐ అధికారులు కోరడం గమనార్హం. దీనిపై కవిత తరఫు న్యాయవాదులు రిప్లై దాఖలు చేయాల్సి ఉంది. సీబీఐ ఏయే అంశాలపై ప్రశ్నించేందుకు సిద్ధమైంది, ఏయే అంశాలను పొందుపరిచిందనే పిటిషన్ కాపీ తమ వద్దకు ఇంకా రాలేదని ఆమె తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు. అయితే, ఈ పిటిషన్‌పై కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.



# మహనీయుల బాటలో పయనిద్దాం

## -ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం ఏప్రిల్ 5: స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా పెరియర్ వహించగా, మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నిర్వాహకులు దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గురజాల వెంకటేశ్వర్లు ల ఆధ్వర్యంలో డాక్టర్ బాబుజి జయంతి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్ల వెంకటరావు పాల్గొని ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈకార్యక్ర మాన్ని ఉదేశించి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగజీవన్ రామ్ లు ఇద్దరు మనకు రెండు కళ్ళ లాంటి వారిని రాజ్యాంగం ద్వారా మనకు రావాల్సిన హక్కులను సాధించుకునేం దుకు ఐక్యమత్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు ఐక్యంగా కలిసి పోరాటం చేయాలని అన్నారు. ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు జగ్జీవన్ రామ్ అని, ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రపంచ చరిత్రలోనే అత్యంత ధీర్ఘకాలిక పార్లమెంటేరియన్ గా చరిత్ర సృష్టించి ప్రజలం దరిచే "బాబూజీ" అని ఆప్యాయంగా పిలిపించుకున్న సామాజిక ఉద్యమకారుడు స్వాతంత్ర సమరయోధుడు, సాంఘిక నాయ్యం కోసం నిరంతరం పోరాడిన ధీరుడు, జాతీయ రాజకీయ నేతగా విభిన్న శాఖల కేంద్ర మంత్రిగా, నెహ్రూ, ఇందిరాగాంధీ నుండి రాజీవ్ గాంధీ వరకు పలు తరాల రాజకీయ నేతలకు సహచరునిగా అర్ధ శతాబ్దం పాటు ఓటమి ఎరుగని పార్లమెంటేరియన్ గా ప్రపంచ రికార్డు సృష్టించిన బాబు జగ్జీవన్ రామ్ నేటి తరం దళితనేతలు, బహుజన నాయకులు, సామాజిక, రాజకీయ రంగంలో పని చేస్తున్న బలహీన వర్గాలకు చెందిన నాయకులు బాబూజీ జీవితం నుండి నేర్చుకోవాల్సింది చాలా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు ఈటే రాజేశ్వరరావు, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోట దేవదానం, జివిఎస్ శంకర్రావు, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అరికిల్ల తిరుపతిరావు, జిల్లా నాయకులు చాట్ల రవికుమార్,కేవీపీస్ జిల్లా నాయకులు తంబల్ల కృష్ణార్జునరావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, ఇల్లందు నాగేంద్ర, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత, నాయకులు కొప్పుల నాగమణి,కుమారి, తెలంగాణ మాదిగ దండోరా మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వలదాసి వెంకట నరమ్మ ,మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నాయకులు ఇసంపల్లి ముత్యం,బొక్క పున్నమయ్య,రాజారావు తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి సీతక్కను సన్మానించిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 05, (ప్రజా కలం )

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలోని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి నివాసానికి విచ్చేసిన పంచాయతీ రాజ్ శాఖ, రూరల్ డెవలప్మెంట్,శిశు సంక్షేమ మంత్రి ధనసరి సీతక్క ను శాలువాతో సత్కరించిన మేయర్ దంపతులు.

## జన జాతర సభకు తరలిరావాలి

### - అబ్జర్వర్ గండ్ర సత్యనారాయణ మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 05, (ప్రజా కలం)

ఈ నెల 6న మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ లో జరిగే జన జాతర సభకు లక్షలాదిగా తరలిరావాలని సరూర్నగర్ రామకృష్ణాపురం బడంగ్పేట్



మీర్పేట లలో జరిగిన ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశంలో అబ్జర్వర్ గండ్ర సత్యనారాయణ, మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కిచెన్నగారి లక్ష్మారెడ్డి, జిల్లా డిసిసి అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి దీప భాస్కర్ రెడ్డి ఏనుగు జంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుక్కుగూడలో జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు ప్రజలలో తరలించాలని వారు కోరారు.



## స్వాతంత్ర సమరంలో దేశంలో అనేక సంస్కరణలను చేపట్టిన మహా యోధుడు బాబు జగ్జీవన్ రాం:ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

ప్రజాకలం/కుత్బుల్లాపూర్

సూరారం డివిజన్ పరిధి సూరారం మెయిన్ రోడ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ & బాబు జగ్జీవన్ రాం భవన్ లో నిర్వహించిన బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తన 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో అంచెలంచెలుగా ఎదిగారని గుర్తు చేశారు. భారతదేశంలో ఎన్నో సంస్కరణలు చేపడుతూ ఉప ప్రధానిగా స్థాయికి చేరుకున్నారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకై అందరూ కలసి పని చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, మాజీ కౌన్సిలర్ కిషన్ రావ్, దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్ గట్టు అశోక్, భూదాల విజయభాస్కర్, సభ్యులు ఆర్.సిద్దయ్య, అమర్ బాబు, రవీందర్, బుచ్చన్న, సత్యనారాయణ, జీజే.రత్నం, అరుణ, వాణి, శ్యామల, అనిత, శివ, ఎన్.ఎస్.రాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు

అడ్డగూడూరు /ప్రజాకలం ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, పలువురు యువకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన రాజకీయ సామాజిక విప్లవ యోధుడు బాబు జీవన్ రామ్ అన్నారు , బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలోబాలెంల బాబు మహాజన్, బుర్రు అనిల్ కుమార్, మాదాను అంతోని, గూడెపు నరేష్, బాలెంల అరవింద్, శాంతి కుమార్, అబ్బులు, కిరణ్, సతీష్, వెంకటేష్, యాదగిరి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

### - మాదిగలను అవమానించిన కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తాం

### - రేవంత్ రెడ్డి మాదిగల ద్రోహి- ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు రావుగల్ల బాబు



మహేశ్వరం, ఏప్రిల్ 05, (ప్రజా కలం )

బాబు జగ్జీవన్ అంబేద్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దగ్ధం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రావుగల్ల బాబు మాదిగ , పెంట నోళ్ళ నరసింహా మాదిగ, గట్టగల్లు ప్రశాంత్ మాదిగ గార్లు మాట్లాడుతూ పార్లమెంట్ సీట్లలో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు మూడు సీట్లు ఉంటే రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ద్రోహం చేసిందని, రేవంత్ రెడ్డి మాలలకు భయపడి తన ముఖ్యమంత్రి సీటును కాపాడుకోవడం కోసం మాలల మాట వింటూ మాదిగలకు అన్యాయం చేస్తున్నాడని అన్నారు.

దళితుల్లో 20% గళ్ళ మాలలకు రెండు సీట్లు కేటాయించి ఊరుకొక్కరు లేని బైండ్ల కులానికి ఒక సీటు ఇచ్చిన రేవంత్ రెడ్డి దళితుల్లో 75% గల మాదిగలకు ఒక్క సీటు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ లో ఐదు శాతం జనాభా కలిగిన తమ రెడ్డి కులానికి ఆరు సీట్లను కేటాయించుకున్న రేవంత్ రెడ్డి 12 శాతం జనాభా గల మాదిగలకు ఒక్క సీటు ఇవ్వకుండా ద్రోహం చేశాడని అన్నారు.మాదిగల మద్దతుతోనే నేను ఈ స్థాయికి ఎదిగిన అని,నా సొంత కులం నన్ను పట్టించుకోకపోయినా మాదిగలు మాత్రం నా ప్రతి ఎదుగుదలలో వెన్నంట ఉన్నరని అనేక వేదికల మీద మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మాదిగలకు అవకాశాలను ఇవ్వకుండా అవమాన పరుస్తూ నమ్మకద్రోహానికి పాల్పడ్డాడని అన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలన్నీటిని భూస్థాపితం చేశామని కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోసం మాదిగలమంతా ఏకమవుతామని అన్నారు.

ఒక్క సీటు కూడా కేటాయించని కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి వైఖరికి నిరసనగా పది రోజుల పాటు నిరసన కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెంట నోళ్ళ నరసింహా మాదిగ, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గట్టగాల్ల ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎస్పి సీనియర్ నాయకులు తొంట జంగన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ప్రయ్యాల శేఖర్, మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముత్యాల రాకష్, ఎర్ర జగన్, ఎర్ర గణేష్, నార్కుంట మహేష్ మాదిగ ఆదిరాల భరత్,ఎర్ర రాజు, మహేందర్,గట్టగల్ల కార్తీక్, ఆదిరాల కర్ణాకర్,మున్నా తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ఆదర్శనీయుడు బాబు జగ్జీవన్ రామ్

### జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులు అర్పించిన మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి



మహేశ్వరం, ఏప్రిల్ 05, (ప్రజా కలం)

అందరికీ ఆదర్శనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి అన్నారు.భారత దేశ ఉప ప్రధానిగా దేశానికి విశేష సేవలందించిన స్వతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా వారికి స్మృతికి నివాళులు అర్పించిన మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు జగ్జీవన్ రామ్ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని భారతదేశంలో వలసవాదానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న స్వాతంత్రోద్యమ పోరాటంతో పాటు కుల నిర్మూలన, సామాజిక సంస్కరణ ఉద్యమాల్లో కీలకంగా పని చేసిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారత దేశ స్వరాజ్య ఉద్యమంతో పాటు తదనంతరం జరిగిన దేశ పునర్నిర్మాణంతో ముడిపడిన ఆయన జీవితం రాజకీయ, సామాజిక, చారిత్రక ప్రాధాన్యత కలిగి ఉన్నది. 1908 ఏప్రిల్ 5వ తేదీన జగ్జీవన్ రామ్ బీహార్?లోని షాబాద్ జిల్లాలోని చిన్న గ్రామమైన చంద్వాలో వసంతాదేవి, శోభిరామ్ దంపతులకు జన్మించారు. దళిత కులంలో పుట్టిన ఆయన పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు చురుకైన విద్యార్థిగా రాణించారు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల్ కో ఆర్డినేటర్ మొహ్మద్ అఫ్జాల్ బేగ్, మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణి జంగారెడ్డి, మహిళా అధ్యక్షురాలు బుక్క ప్రశాంతి పాండురంగ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు ఎగ్గిడి జగదీష్, సీనియర్ నాయకులు ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, సౌడపు వెంకటేష్ గౌడ్, గుండ్ర సుధాకర్ రెడ్డి, వత్తుల నారాయణ కత్తుల వెంకటేష్, కుందూరి యుగంధర్ గౌడ్, వరికుప్పల బాబు, నూకం సురేందర్, ఐనవోలు శ్రీకాంత్ రెడ్డి, గోరెనకాల యాదయ్య, బొక్క దేవేందర్ రెడ్డి, ప్రభాకర్ మీగడ శేఖర్, పాపగాళ్ల రవీందర్ వసంత్ సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి

### కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ సెల్ కడ్తాల్ మండల చైర్మన్ పోతుగంటి అశోక్

కడ్తాల్, ఏప్రిల్ 05, (ప్రజా కలం)

స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్‌హాజయంతి సందర్భంగా కడ్తాల మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కడ్తాల్ మండల చైర్మన్. పోతుగంటి అశోక్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు బిచ్య నాయక్ నివాళులర్పించారు. సీఎం రేవంత్ రెడ్డి గారు బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శంగా తీసుకొని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని అన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా బడుగు బలహీన వర్గాల ఉన్నతికి ప్రభుత్వం అంకితభావంతో ముందుకు సాగుతుందని తెలిపారు. తన జీవితమంతా కూడా అంటరానితనం అసమానతలకు రాజీలేని పోరాటం చేశారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్ అన్నారు.స్వతంత్రోద్యమంలో పాత్ర పోషించి పలుమార్లు జైలుకు వెళ్లారని పోతుగంటి అశోక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామకృష్ణ, సేవాదళ్ గురిగళ్ళ లక్ష్మయ్య, టౌన్ ప్రెసిడెంట్ రామచంద్ర నాయక్, వార్డ్ మెంబర్ మంకీ శీను, సత్యం, క్యమ రాజేష్, సాయిలు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# బిజెపిని ఓడించండి సిపిఎంను గెలిపించండి

### -పోరాడే నాయకుడు యండి. జహంగీర్ - సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్ పిలుపు




భువనగిరి, ఏప్రిల్ 05, (ప్రజా కలం)

ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేస్తూ, ప్రజలపై భారాలు మోపుతూ, దేశ సమైక్యత సమగ్రతను దెబ్బ తీస్తూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తున్నా బిజెపి ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా చిత్తుచిత్తుగా ఓడించాలని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లో సిపిఎం అభ్యర్థి యండి. జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థి గెలిస్తే ఈ నియోజకవర్గము అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని వారు తెలియజేశారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్ లో సిపిఎం భువనగిరి నియోజకవర్గ సమావేశం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిరిపంగి స్వామి, దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ, పగిళ్ల లింగారెడ్డి అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బి. వెంకట్ పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలు ఉంటే దేశము ఐక్యంగా ముందుకు పోతుందని ప్రజల మధ్యన ఐక్యత పెరుగుతుందని ఈ ఐక్యతను దెబ్బతీయడానికి మోడీ బిజెపి ప్రభుత్వం మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అమ్ముతున్నారని అన్నారు. ప్రభుత్వ రంగం కాపాడాలంటే దేశంలో బిజెపిని ఓడించాలని తెలియజేశారు. బిజెపి అధికారం చేపట్టిన ఈ పది సంవత్సరాల కాలంలో దళితులు గిరిజనులు మహిళలు అనేక దాడులకు గురవుతున్నారని వారి పైన హత్యలు అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వెలిబుచ్చారు. బిజెపి అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాల ఫలితంగా విపరీతమైన ధరలు పెరిగి నిత్యవసర ధరలు సామాన్య ప్రజలు కొని తినే పరిస్థితిలో లేరని రోజుకు ఆకలి దారిద్రం పెరిగిపోతుందని ప్రజలలో కొనుగోలు శక్తి తగ్గిందని అన్నారు. దీనితో రైతులు గ్రామాలలో వ్యవసాయ కూలీల ఆత్మహత్యలు పెరిగాయని అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అవినీతిని చట్టబద్ధత చేసిందని అవినీతి చేసిన వారు బిజెపిలో చేరితే నీతిమంతులు అవుతున్నారని ఇది ఎట్లా కరెక్ట్ అని వారు ప్రశ్నించారు. మరో పక్క ప్రశ్నించు వారిని ఎదిరించే వారిని హక్కులను అడిగే వారిని నిర్బంధాలు మోస్తూ వారి మీద తప్పుడు కేసులు పెడుతూ భయభ్రాంతుల గురి చేస్తూ జైల్లో పెడుతున్నారని వారు ఆవేదన వెలిబుచ్చారు. కేంద్రంలోని బిజెపిని అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఒకటై ఓడించాలని దేశంలో సిపిఎంను గెలిపించాలని వెంకట్ ప్రజలను కోరినారు. సిపిఎం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి యండి.జహంగీర్ మాట్లాడుతూ బోనగిరి పార్లమెంటు పోటీ చేసిన కాంగ్రెస్ ,బిజెపి ,బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు అడిగే నైతిక హక్కు విలువలు లేవని వారు ఏనాడు కూడా ప్రజల పక్షాన పోరాటాలు చేయలేదని ప్రధానంగా వారి ఆస్తులను కాపాడుకోవడానికి వారి దగ్గర ఉన్న డబ్బులను వెదజల్లి గెలవడానికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సిపిఎం పార్టీగా అనేక ఉద్యమాలు యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధితో పాటు నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేశామని సాగు తాగునీరు విద్య వైద్యము ఉపాధి పొల్యూషన్ మూసీ జల కాలుష్యం నివారించాలని పాదయాత్రలు ధర్నాలు పికటింగులు అనేక ఉద్యమాలు కొనసాగించి ప్రజల పక్షాన నిలబడి నేటికీ ఉద్యమాలకు కొనసాగిస్తున్నామని తెలియజేశారు. ఈ నియోజకవర్గం పై సమగ్ర అవగాహనతో ఉన్నామని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే పార్లమెంటులో ప్రశ్నించాలంటే ప్రజల పక్షాన నిలబడాలంటే సిపిఎం అభ్యర్థిగా నన్ను గెలిపించాలని ప్రజలను పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ బోనగిరి పార్లమెంటు నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజలు సిపిఎం అభ్యర్థి యండి జహాజంగీర్ గారి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జె.వెంకటేష్, పగిళ్ల ఆశయ, కొండమడుగు నర్సింహ, నారి అయిలయ్య, జగదీష్,బట్టుపల్లి అనురాధ, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశలత , డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్ నాయక్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరపాటి రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దె రాజయ్య, గడ్డం వెంకటేష్, సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, టపురు సంఘం రాష్ట్ర నాయకురాలు అరుణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజ్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# జైలు జీవితం గడుపుతున్న వారికి న్యాయం చేయాలి-కొలన్ శంకర్ రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 05,(ప్రజా కలం )

జైలు జీవితం గడుపుతున్న వారికి న్యాయం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ సింగల్ విండో ఛైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి అన్నారు.



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ సింగల్ విండో ఛైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి బృందం కర్నాల్ జిల్లాలో హర్యానా రాష్ట్ర ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ ని కలిసి ఇటీవల్ల తరచుగా దక్షిణది రాష్ట్రాల యువత ఉపాది, వ్యాపార నిమ్మితం హర్యానా లో నివాసం ఉన్న వారికి అక్కడ సంఘ విద్రోహ శక్తుల వేదింపులతో రక్షణ లేకుండా పోతోందని హర్యానా నూతన ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైని గారిని కర్నాల్ జిల్లా కేంద్రంలో కలిసి వినతిపత్రం సమర్పించి వారి సమస్యను వివరించారు. ఇటీవల్ల హైద్రాబాద్ వాసులకు వివిధ ప్రాంతంలో జరిగిన అక్రమ కెసులపై అన్యాయంగా హర్యానా పోలీసులతో జరిగిన వేదింపులతో జైలు జీవితం గడుపుతున్న హైదరాబాద్ వాసులకు న్యాయం చేయాలని వినతి పత్రమం అందించడం జరిగిందని కోలన్ శంకర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో పి కృష్ణ , సతీష్ , సునీల్ ఇతరులు పాల్గొన్నారు.

# జనజాతర మహాసభను విజయవంతం చేయాలి

## -మండల పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్



**కడ్తాల్,ఏప్రిల్ 05, (ప్రజా కలం)**

కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ జన జాతర భహిరంగ సభను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు జనజాతర భహిరంగ సభకు ఎఐసిసి నాయకులు రాహుల్ గాంధీ, ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖర్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పార్టీ జాతీయ నేతలు పాల్గొని రాష్ట్ర జాతీయ గ్యారంటిలను ప్రకటిస్తారని తెలిపారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల్లో 15 పార్లమెంట్ స్థానాలు గెలవాలన్న పట్టుదలతో ఉన్నామన్నారు. తెలంగాణలో 15 పార్లమెంట్ స్థానాలు గెలిచి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన సోనియమ్మకు కృతజ్ఞత చెబుదామన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ కార్యకర్తలందరికీ అండగా నిలబడేందుకు, దేశాన్ని కాపాడుకునేం దుకు రాహుల్ గాంధీ వేల కిలోమీటర్లు నడిచారని, పార్టీకి అండగా నిలబడి సోనియమ్మ నాయకత్వానికి బలపరచాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో ప్రజాసంక్షేమ పాలన నడుస్తుందని అన్నారు. గత బీర్ఎస్ ప్రభుత్వం పదిసంవత్సరాలు పాటు అధికారంలో ఉండి అవినీతితో పాటు ఏడు లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని అదొగతి పాలు చేశారని అన్నారు. అలాగే పదేళ్లపాటు ప్రధానిగా ఉన్న మోడీ మరియు బీజేపీ ప్రభుత్వం మన దేశానికీ, మన ప్రాంతానికి ఏమి న్యాయం చేశారో చెప్పాలన్నారు. పదేళ్ల అదికారంలో ఉన్న మనకు ఎలాంటి న్యాయం చేయని మోడీని మరియు కెసిఆర్ ను చూసి మరోసారి ఓటెయ్యమని బిజెపి మరియు బీర్ఎస్ నేతలు అడుగుతుండటం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణలో బీర్ఎస్ ప్రభుత్వానికీ ప్రజలు ఎలా చరమగితం పాడారో దేశంలో కూడ బీజేపీ ప్రభుత్వానికీ చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం సాధ్యమన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో మెజారిటీ స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు రామకృష్ణ, మండల పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు లక్ష్మయ్య, వర్కింగ్ అధ్యక్షుడు రాంచందర్ నాయక్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు పోతుగంటి అశోక్, సత్యం యాదవ్, మంకీ శ్రీను, క్యామ రాజేష్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలు మరువలేనివి

## -మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 05, (ప్రజా కలం )

మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా




బాలాపూర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ మహనీయుల త్యాగాలు మరువలేనివని వారి ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే వాళ్లు కలలు కన్నా స్వరాష్ట్రం ఏర్పడుతుందని మాజి మంత్రిగారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 05, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్



ఇంద్రారెడ్డి స్మారక భవనం లో నూతనంగా నిర్మించిన జిల్లా గ్రంథాలయాన్ని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు. అక్కడికి విచ్చేసిన విద్యార్థులని అక్కడ ఉన్న సదుపాయాలని సమస్యలని అడిగి తెలుసుకున్నారు. మీరు అడిగిన బుక్కులు లేని పక్షంలో లైబ్రేరియన్ కి నోటు రాసి ఇచ్చిన ఎడల తక్షణమే అట్టి బుక్కులు విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.



# రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం

## -సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య





హైదరాబాద్, ఏప్రిల్ 05, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా సిఐటియు కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతులు బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం 5 6 7 తేదీలలో జరుగుతున్నాయని క్లాసులను ఉదయం 9 గంటలకు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ వీరయ్య ప్రారంభిస్తూ క్లాసు బోధించడం జరిగింది. అంతర్జాతీయ పరిస్థితులు దేశ పరిస్థితులు కార్మికుల కర్తవ్యాల సమస్యలపై ఏమైనా మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలం నుండి భారతదేశ జనాభాలో సగభాగం దారిద్ర రేఖ లో ప్రజలు ఉన్నారు దేశంలో ఉన్నటువంటి కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుగుణంగా మార్చి కార్మికులను శ్రమదోకి గురి చేస్తున్నారు. కార్మికులకు కనీస వేతనం 178 రోజు కూలి ఉంటే సరిపోతుంది అని బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ కార్మిక చట్టాన్ని అమలు చేస్తూ కార్మిక కుటుంబాల్లో అంధకారంలోకి నెట్టు వేయడం జరిగింది. దేశంలో ఉన్నటువంటి ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలంటే విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించకుండా దేశ ప్రజల మధ్యల చర్చి లేపుతూ కులమత బేధాలు రెచ్చగొడుతూ అనేక దాడులు చేస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వం ఈ 10 సంవత్సరాల కాలంలో దేశంలో ఉన్నటువంటి సంపద మొత్తం బడా పెట్టుబడిదారులకు అప్పచెప్పి బిజెపి పార్టీకి దొడ్డి దారుణ ఎలక్ట్రికల్ బాండ్ పార్టీ వండు పేరుతో వేలకోట్ల రూపాయలు దండుకోవడం జరిగింది మరొకవైపు దేశంలో ఉన్న అవినీతిపరులు అందర్నీ న్యాయంగా శిక్షించకుండా బిజెపి కండువా కప్పుకొని బిజెపి పార్టీలో చేరినట్లయితే వారి పైన ఉన్నటువంటి కేసులన్నీ మాఫీ చేయడం జరుగుతుంది. మరొకవైపు 2024లో జరగబోయే ఎంపీ ఎన్నికల్లో బిజెపి గెలవాలని ప్రతిపక్ష పార్టీలు అయినటువంటి వారిపైన ఈడి లాంటి ప్రభుత్వ అధికారులను ఉపయోగించి తప్పుడు కేసులు బనాయించి ఇబ్బంది గురి చేస్తున్నారు. కాబట్టి కార్మికులందరూ దేశంలో జరుగుతున్నటువంటి రాజకీయడలను తెలుసుకొని తమ సమస్యలను తెలుసుకొని కార్మికుల సమస్యలను పరిష్కరించే పరిష్కరించే విధంగా ముందుకు వెళ్లాలి తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఒక్క స్థానం కూడా గెలవకూడదు బోనగిరిలో సిపిఎం పార్టీ అభ్యర్థి జహంగీర్ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి పార్లమెంటులో మన సమస్యలపై నిలదీసి పరిష్కరించే బాధ్యత గా మన ఎంపీ అభ్యర్థి జహంగీర్ ఉంటాడు కాబట్టి మీరందరూ అత్యధిక మెజార్టీతో ఆయన గెలిపించాలని అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ చైతన్యపరిచి సిపిఐఎం పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజు, కార్యదర్శి చంద్రమోహన్, కోశాధికారి కవిత, ఉపాధ్యక్షులు రుద్ర కుమార్, రవికుమార్, కీసరి నర్సిరెడ్డి, డి జగదీష్, సహాయ కార్యదర్శులు స్వప్న, బ్రహ్మయ్య, అల్లి దేవేందర్, మరియు జిల్లా కమిటీ సభ్యులు సీఐటీయూ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపికి గుడ్ బై కాంగ్రెస్ లో చేరిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ బీజేపీ కి రాజీనామా చేసారు. తన రాజీనామా లేఖను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కి పంపించారు. రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యం అయ్యేందుకు, ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తన రాజీనామా లేఖలో వెల్లడించారు.**



ప్రజాకలం/కుత్బుల్లాపూర్

సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసిసి ఇంఛార్జ్ దీపాదాస్ మున్షి ల సమక్షంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ లో చేరారు. ఏఐసిసి ఇంఛార్జ్ దీపాదాస్ మున్షి కాంగ్రెస్ కండువా కప్పి కూన శ్రీశైలం గౌడ్ ని పార్టీలోకి ఆహ్వానించారు. కూన శ్రీశైలం గౌడ్ తో పాటు ఆయన సోదరుడు కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, కార్పొరేటర్ ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ రాముగౌడ్ లు కాంగ్రెస్ లో చేరారు. త్వరలోనే ఆయన అనుచరగణం, మిగతా బీజేపీ క్యాడర్ కాంగ్రెస్ లో చేరుతారని తెలిపారు. పార్టీలో చేరిన అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన విధ్వంసం నుండి సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని భావించి, ఆ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని తెలిపారు. తాను 27 ఏళ్ళు కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని, ఘర్ వాపసీ లో భాగంగా మళ్ళీ కాంగ్రెస్ లోకి రావడం సంతోషంగా ఉందన్నారు. మల్కాజ్ గిరిలో కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కొరకు కృషి చేస్తానని, మరోసారి మల్కాజ్ గిరిలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇంఛార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఏఐసిసి పరిశీలకులు శోభారాణి, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఇన్చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, జోత్స్న శివారెడ్డి, చరణ్ కౌశిక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



ప్రజాకలం/కుత్బుల్లాపూర్

బాబూ జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎంఎల్సి మహేందర్ రెడ్డి, ఎంఎల్సి మహేశ్ కుమార్ గౌడ్, ప్లానింగ్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్ధి, టిపిసిసి ఉపాధ్యక్షులు మల్లు రవి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి మరియు ముఖ్య నాయకులతో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి నివాళి అర్పించిన వారిలో ఉన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ పార్టీ

ప్రజాకలం/కుత్బుల్లాపూర్

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ పార్టీ అని రంగారెడ్డి జిల్లా డిసిసి మాజీ అధ్యక్షులు కేఎం ప్రతాప్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి రంగారెడ్డి నగర్ డివిజన్ పంచశీల కాలనీలో, పంచశీల కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాప సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ పార్టీకి, ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ విచ్చేసి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో (మగ్రీబ్ కి నమాజ్) పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ పార్టీ అన్నారు, స్నేహ భావాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొయిజ్, సీనియర్ నాయకులు కె.రాములు, యం.డి.కాజా మియా, యం.డి. సిరాజుద్దీన్, షేక్ బాబు మియా,యం.డి. రషీద్,షేక్ ఇర్ఫాన్, యం.డి. షాకీర్, యం.డి. నిజాం, ఫిరోజ్ ఖాన్, యం.డి.తహర్, నసీర్ బాసి,యం.డి. అర్షద్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.




# పార్లమెంట్ ఎన్నికల్లో సైనికుల పని చేయాలి: దమ్మని శ్రావణ్ కుమార్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్

కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని మేడ్చల్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు ధమని శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం ముఖ్య కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బేకు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గారెంటీలను దృష్టిలో పెట్టుకొని జన సమీకరణ చేయాలని కార్యకర్తలందరిని కోరారు. ఇప్పుడు ఎలక్షన్ కోడ్ ఉన్నందున కోడ్ అనంతరం కాంగ్రెస్ గ్యారంటీలు అన్నింటిని కూడా ప్రజలందరికీ తూచా తప్పకుండా అమలు చేయించి అర్హులైన వారందరికీ అందేలా తమ వంతు సాయ



శక్తులకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈసమావేశంలో ఏ బ్లాక్ ప్రధాన కార్యదర్శి ఏ పుల్లంరాజు, కాంగ్రెస్ నాయకులు బి.రంగయ్య, అనిల్, వికాస్ రెడ్డి, మహిళా నాయకురాలు బి.పల్లవి, సుజాత యాదవ్, జయరాం నగర్ లక్ష్మి, లక్ష్మీ యాదవ్. రేవతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 7వ తేదీన మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

## మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధనుంజయ్

మహేశ్వరం, ఏప్రిల్ 05,(ప్రజా కలం )

మహేశ్వరం మోడల్ స్కూల్లో 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతిలో గల 100 సీట్లకు 7వ తరగతి నుండి 10వ తరగతులలో గల ఖాళీ సీట్లకు ఆన్లైన్లో అప్లై చేసుకున్న విద్యార్థులు ఈనెల 7వ తేది ఆదివారం రోజున జరిగే ప్రవేశ పరీక్ష హాజరు కావాల్సిందిగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధనుంజయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 6వ తరగతి ప్రవేశం కోసం విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి 12గంటల వరకు పరీక్ష ఉంటుంది. అదే విధంగా 7వ తరగతి నుండి 10వ తరగతి ప్రవేశాల కోసం మధ్యాహ్నం 2 గంటల నుండి 4గంటల వరకు పరీక్ష వుంటుంది. విధ్యార్థులు తెలంగాణ ఏఎంఎస్ సిజిజి. గవర్నమెంట్. ఇన్ వెబ్సైట్ నుండి హాల్ టికెట్స్ తీసుకోవచ్చు. పరీక్ష సమయానికి ఒక గంట ముందే విధ్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి అని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు.

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com